# సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.18-12-2021 శనివారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది.10-12-2021. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/632- ది.30-09-2021 గురువారం నాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/633- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/634- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పోరేషన్ స్టేడియం కాంప్లెక్స్ ప్రక్కన గల స్థలము నందు నిర్మించిన 320 చ.అ.ల విస్తీర్ణము కలిగిన షాపును శ్రీ డి.సువర్ణ రాజు మరియు నలుగురు యితరులుతో ఏర్పడిన దళిత స్వావలంబన కామన్ ఇంట్రెస్ట్ గ్రూపునకు కేటాయించు నిమిత్తము గుడ్ విల్ మొత్తముగా రూ.4,78,260/-లు మరియు నెలవారీ అద్దె రూ.800/-లుగా నిర్ణయించి ప్రతిపాదనను స్థాయీ సంఘము వారి ముందుంచగా, టెండరు ప్రక్రియ ద్వారా షెడ్యూల్ కులముల వారికి కేటాయించవలసినదిగా తీర్మానించిన తీర్మానము నెం.513, ది.10-03-2017ను చదవడమైనది.

సదరు తీర్మానము 3 నెలల కాలపరిమితిలో అమలు కానందున అప్పటి స్థాయీ సంఘ సభ్యులు సదరు తీర్మానమును పునఃపరిశీలన నిమిత్తము మరలా స్థాయీ సంఘము వారి ముందుంచవలసినదిగా కోరినందున, మరలా స్థాయీ సంఘము వారు ముందుంచగా, స్థాయీ సంఘ సభ్యులు ఓటింగ్ ప్రక్రియ ద్వారా ఆఫీసు ప్రతిపాదనను స్థాయీ సంఘ తీర్మానము నెం.375, ది.01-12-2017 నందు ఆమోదించినారు. తదుపరి, సదరు తీర్మానమును నిలుపుదల చేయగోరుతూ శ్రీమతి సొంగ శాంతిశ్రీ గౌరవ హై కోర్టు నందు W.P.No.1492/2018 దాఖలు చేయగా, గౌరవ హైకోర్టు వారు Status-Quo ఉత్తర్వులను జారీ చేసినందున సదరు షాపును నగరపాలక సంస్థ అధీనములో ఉంచడమైనది.

తదుపరి, గౌరవ హైకోర్టు వారు W.P.No.1492/2018ను డిస్మిస్ చేసినందున, స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.375, ది.01-12-2017 ప్రకారము సదరు షాపును దళిత స్వావలంబన కామన్ ఇంట్రెస్ట్ గ్రూపు వారికి కేటాయించుటకు ఉత్తర్వులు జారీ చేయగోరుచూ W.P.No.15923/2021 దాఖలు చేయగా, సదరు కేసును గౌరవ హైకోర్టు వారు విచారణకు స్వీకరించినారు కానీ, ఎటువంటి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసియుండలేదు.

అందుపై, ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పోరేషన్ స్టేడియం కాంప్లెక్స్ ప్రక్కన నిర్మించిన 320 చ.అ.ల విస్తీర్ణములో గల షాపును టెండరు-కం-బహిరంగ వేలము ప్రక్రియ ద్వారా లీజుకు కేటాయించుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.N5-116012/2021)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.444, తేది.30-09-2021 నందు వాయిదా వేయడమైనది)

4/635- కౌన్సిల్ నకు మనవి చేయునది ఏమనగా ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 34, తేది.10.2.2021 నందు సంఖ్య 55 మంది టీచర్లను ఒక పురపాలక సంఘము / మునిసిపల్ కార్పోరేషన్ నుండి వేరొక పురపాలక సంఘము / కార్పోరేషన్ లకు బదిలీ చేయుట జరిగినది. వాటిలో ఇతర టీచర్లతో పాటు వరుస సంఖ్య (41) నందు శ్రీమతి కె. ఉమా మహేశ్వరీ దేవి, స్కూల్అసిస్టెంట్ (ఫిజికల్ఎడ్యుకేషన్), ఆంధ్ర నలంద మునిసిపల్ హై స్కూల్, గుడివాడ పురపాలక సంఘము నుండి విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ కు మరియు వరుస సంఖ్య (50) నందు శ్రీమతి సి.హెచ్. హవీల, (ఫిజికల్ ఎడ్యుకేషన్), రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పోరేషన్ నుండి విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ ఇచ్చు No Objection Certificate ను అనుసరించి విజయవాడకు బదిలీ చేయుట జరిగినది.

ప్రస్తుతము ఒకే ఒక స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) ఎస్.పి.ఎస్. మునిసిపల్ కార్పోరేషన్ హై స్కూల్, ఎల్.బి.ఎస్. నగర్, విజయవాడ నందు 6/2019 నుండి ఖాళీగా ఉన్నది.

కావున పైన తెలిపిన ఇద్దరిలో ఒకరికి విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ కౌన్సిల్ నుండి నో అబ్జక్షన్ సర్టిఫికెట్ ఇవ్వవలసి ఉన్నది.

ఈ విషయమై తెలియచేయునది ఏమనగా శ్రీమతి సి.హెచ్.హవీల, స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్), CJRM మునిసిపల్ హై స్కూల్, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా గారు విజయవాడలో ఉన్న తమ తల్లితండ్రులు హృదయమునకు చెందిన మరియు బ్రెయిన్ సంబంధిత వ్యాధులతో బాధపడుచున్నందున రాజమండ్రి నుండి విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ ఖాళీగా ఉన్నస్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) ట్రాన్స్ఫర్ కొరకు కోరగా సదరు ఉద్యోగి ట్రాన్స్ఫర్ విషయమును గౌరవ దేవాదాయశాఖా మంత్రివర్యులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు మునిసిపల్ మంత్రివర్యుల దృష్టికి తమ లేఖ ద్వారా తీసుకొని వెళ్లగా సదరు ట్రాన్స్ఫర్ ను ఆమోదిస్తూ ప్రభుత్వము తమ ఉత్తర్వులు నెం.34, తేది.10.02.2021 ద్వారా ఇతర ఉద్యోగుల బదిలీలతో పాటు శ్రీమతి హవీల, స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పోరేషన్ గారిని విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ కు బదిలీ చేయుట జరిగినది.

శ్రీమతి కె.ఉమామహేశ్వరీ దేవి, స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) గుడివాడ మునిసిపాలిటీ నుండి విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ కు అదే ప్రభుత్వ ఉత్తర్వుల నందు వరుస సంఖ్య (41) నందు ట్రాన్స్ఫర్ నిమిత్తము ఆదేశములు జారీ చేయబడినవి. శ్రీమతి కె.ఉమా మహేశ్వరీ దేవి, స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్), గుడివాడ పురపాలక సంఘం గారు తమ దరఖాస్తు తేది.06-09-2021 నందు తాను DSC 2000 ద్వారా ఎంపిక కాబడి గుడివాడ పురపాలక సంఘము నందు 13 సం.ల నుండి పని చేయుచున్నానని మరియు తన తండ్రి గారు క్యాన్సర్ తో బాధ పడుచున్నందున విజయవాడలో హాస్పిటల్ నందు ట్రీట్మెంట్ నిమిత్తము తను విజయవాడలో ఉండుట అత్యవసరముగా తెలియచేసినది. తనకు గతంలో మునిసిపల్ కౌన్సిల్ విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ No Objection Certificate ఇవ్వబడినదని తెలియజేసి G.O.34 ద్వారా ట్రాన్స్ఫర్

ఇప్పుడు ఇవ్వబడినదని కౌన్సిల్ నుండి No Objection Certificate OC కొరకు అభ్యర్థించి యున్నారని కౌన్సిల్ నకు తెలియజేయడమైనది.

ప్రస్తుతము విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నందు తేది.17-06-2019 నుండి ఒకే ఒక స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) పోస్టు ట్రాన్స్ఫర్ వేకెన్సీ ఉన్నది. ప్రస్తుతము సదరు స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పోస్ట్ నకు ప్రమోషన్ అర్హత కలిగిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు ఎవరూ లేరు. కావున సదరు స్కూల్ అసిస్టెంట్ (PE) ఖాళీని ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శ్రీమతి కె.ఉమా మహేశ్వరీ దేవి, స్కూల్ అసిస్టెంట్ (PE) ఆంధ్ర నలంద మునిసిపల్ హై స్కూల్ గుడివాడ లేదా శ్రీమతి హవీల, స్కూల్ అసిస్టెంట్ (PE), రాజమహేంద్రవరం గారి బదిలీతో నింపుటకు కౌన్సిల్ వారి ఆమోదం నిమిత్తం NOC ఇచ్చుటకు అనుమతి కొరకు సమర్పించడమైనది.

(Rc.K3-121150/2021)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.452, తేది.30-09-2021 నందు వాయిదా వేయడమైనది)

5/636- కమీషనరు ఎ.పి.సి.ఆర్.డి.ఏ వారి లేఖ నెం.CLU/566/2019, తేది: 04-03-2020 నందు శ్రీ వల్లూరు రవీంద్రనాథ్ తండ్రి: (లేటు) వల్లూరు పూర్ణచంద్ర రావు గారు (బందరు రోడ్డు) మహాత్మాగాంధి రోడ్డు లోని ఎన్.టి.ఎస్.నెం.116 పార్టు (పాతది), ఎన్.టి.ఎస్.నెం.1507 (కొత్తది), సర్వే నెం.24 పార్టు ప్రకారం రెవెన్యూ వార్డు నెం.11 బ్లాకు నెం.28 , డోరు నెంబరు 40-1-51ఎ, 1బి, మహాత్మాగాంధి రోడ్డు, విజయవాడ లోని 3946.09 చ.మీ నివాస వినియోగములో వున్న స్థలమును నివాస వినియోగము నుండి వాణిజ్య ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయుటకు గాను విజయవాడ నగరపాలక సంస్థ గౌరవ కౌన్సిల్ వారి తీర్మానము నెంబరు :88/2018, తేది.11-04-2018 ద్వారా తీర్మానము పొందిన నకలును తదుపరి తీసుకోవలసిన చర్యలు కొరకు లేఖ నెం.ఆర్.సి.జి2-108530/2018, తేది.07-06-2019 ద్వారా పంపుట జరిగినదని తెలియజేయుచూ, ప్రస్తుతము అర్జీదారు కోరిన జి.ఓ.ఎం.ఎస్. నెం.674 ఎం.ఏ డిపార్టుమెంట్, తేది: 29-12-2006 లో వాణిజ్య వినియోగములో గల మూడు ఉప వినియోగములలో ఉన్న సెంట్రల్ కమర్షియల్ వినియోగము కొరకు కౌన్సిల్ తీర్మానించిన సవరణ ప్రియాంబులును పంపవలసినదిగా కోరియున్నారు.

గతములో శ్రీ వల్లూరు రవీంద్రనాథ్ తండ్రి: (లేటు) వల్లూరు పూర్ణచంద్ర రావు తమ దరఖాస్తులో (బందరురోడ్డు) మహాత్మాగాంధి రోడ్డు లోని ఎన్.టి.ఎస్.నెం.116 పార్టు (పాతది), ఎన్.టి.ఎస్.నెం.1507 (కొత్తది) , సర్వే నెం.24 పార్టు ప్రకారం రెవెన్యూ వార్డు నెం.11 బ్లాకు నెం.28, డోరు నెంబరు 40-1-51ఎ, 1బి, మహాత్మాగాంధి రోడ్డు, విజయవాడ లోని మొత్తం 5489.17 చ.మీ లేక 6565.20 చ. గజముల స్థలములో కొంత భాగము అనగా 766.16 చ.మీ లేక 916.35 చ.గజముల స్థలము మాస్టరు ప్లాను ప్రకారము వాణిజ్య వినియోగములో వున్నది. మిగిలిన స్థలము 4723.01 చ. మీ లేక 5648.85 చ.గ స్థలము నివాస వినియోగములో వున్నది. కావున అర్జీదారు మిగిలిన నివాస వినియోగములో వున్న స్థలమును నివాస వినియోగము నుండి వాణిజ్య ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయవలసినదిగా కోరగా కౌన్సిల్ వారి తీర్మానము నెంబరు 88/2018, తేది.11-04-2018 ద్వారా తీర్మానము చేసియున్నారు.

తదుపరి టౌన్ సర్వేయరు గారి రిమార్కుల ననుసరించి సదరు ప్రతిపాదిత స్థల విస్తీర్ణం 5395.80 చ.గ గా గల స్థలము ఎన్.టి.ఎస్.నెం.1507 (కొత్తది), రెవెన్యూ వార్డు నెం.11 బ్లాకు నెం. 28 నందు 3717.30 చ.గ స్థలము మరియు ఎన్.టి.ఎస్.నెం.1576 (కొత్తది), వార్డు నెం.11

బ్లాకు  నెం.29 నందు 1678.50 చ.గ స్థలము వెరశి మొత్తము స్థలము 5395.80 చ.గజముల ప్రైవేటు  స్థలముగా  వున్నది.  మరియు సదరు స్థలమునకు దక్షిణము వైపు గల అర్జీదారు స్థలము 891.00 చదరపు గజములు సెంట్రల్ కమర్షియల్ జోన్ నందు గల  స్థలమునకు  మాస్టరు ప్లాను ప్రకారము 120'-0" అడుగుల మహాత్మాగాంధి రోడ్డు సర్వే రికార్డుల ప్రకారము కలదని తెలియజేసియున్నారు.

జోనల్ డెవలప్మెంట్ ప్లాను (ZDP) ప్రకారం సదరు స్థలము కొంత భాగము నివాస వినియోగ స్థలముగా మరియు కొంత భాగము మహాత్మాగాంధి రోడ్డు వైపునకు సెంట్రల్ కమర్షియల్ వినియోగముగా మార్క్ చేయబడినది.   సదరు స్థలమునకు  దక్షిణం వైపు మహాత్మాగాంధి రోడ్డుగా దారి  కలిగి వున్నది.  సదరు ప్రాంతము వాణిజ్య  భవనాల నిర్మాణములో అభివృద్ధి చెంది వున్నది. గతములో నివాస వినియోగ ఏరియాగా ఉపయోగించబడి వున్నది.  సదరు స్థలము సెంట్రల్ కమర్షియల్  యోగ్యంగా  చేయు అవకాశము వున్నది.

ది.23-4-16 గల ప్రభుత్వము వారి ఉత్తర్వులు నెం.95 ఎం.ఎ & యు.డి. డిపార్టుమెంటు వారు భూ వినియోగ మార్పిడి చేయు అధికారము, ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఎ.పి.ఎం.ఆర్.డి.ఏ వారికి బదలాయించి యున్నారు.

కావున ఎ.పి.ఎం.ఆర్.డి.ఏ  వారికి పంపుటకు గాను అర్జీదారు కోరిన భూ వినియోగ మార్పు కొరకు ప్రతిపాదిత స్థలముపై ఎటువంటి న్యాయపరమైన అభ్యంతరములు లేవను ధృవీకరణ కొరకు పై భూ వినియోగ మార్పు యొక్క వివరములను ది.13-08-2021 న పత్రికా ప్రకటన ద్వారా కోరగా ప్రజల నుండి ఎటువంటి అభ్యంతరములు వచ్చియుండలేదు.

మరియు జాయింట్ కలెక్టర్ & కాంపిటెంట్ అథారిటి అర్బన్ ల్యాండ్ సీలింగ్స్ విజయవాడ వారి ద్వారా  జారీ చేసిన ఎండార్సుమెంటు  నెం.L.Dis:4/2021, తేది.09-08-2021  నందు విజయవాడ అర్బన్ ఎగ్లమరేషన్ పరిధిలోని విజయవాడ టౌన్ లోని పాత ఎన్.టి.ఎస్. నెం: 116, బ్లాకు నెం: 5, రెవెన్యూ వార్డు నెం:11 క్రొత్త ఎన్.టి.ఎస్. నెం: 1507, బ్లాకు నెంబరు: 28, రెవెన్యూ వార్డు నెంబరు: 11) మరియు పటమట గ్రామము లోని రీ సర్వే నెంబరు:24 (ప్రస్తుతం ఎన్.టి.ఎస్. నెం: 1576, బ్లాకు నెంబరు: 29, రెవెన్యూ వార్డు నెంబరు: 11) గల స్థలము అర్బన్ ల్యాండ్ సీలింగ్ భూమి కాదని తెలియజేసియున్నారు.

కావున  దరఖాస్తులో మహాత్మాగాంధి రోడ్డు  లోని ఎన్.టి.ఎస్.నెం.1507 (కొత్తది), రెవెన్యూ వార్డు నెం.11  బ్లాకు  నెం.28 నందు 3717.30 చ.గ స్థలము మరియు ఎన్.టి.ఎస్.నెం.1576 (కొత్తది), వార్డు నెం.11  బ్లాకు  నెం.29 నందు 1678.50 చ.గ స్థలము వెరశి మొత్తము స్థలము 5395.80 చ.గజముల నివాస వినియోగములో  స్థలమును నివాస  వినియోగము నుండి సెంట్రల్ కమర్షియల్  ఉపయోగమునకు భూ వినియోగ మార్పిడి చేయుటకు కమీషనరు, సి.ఆర్.డి.ఏ వారికి గౌరవ కౌన్సిల్ వారి తీర్మానమును పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయము కోరుచూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి1-108530/2018)

6/637-   గౌరవ మంత్రి వర్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాస్ గారు మరియు నగర మేయర్ గారు విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్–1 పరిధి లో ఉన్న 45వ డివిజన్ నందు పర్యటించి రోటరీ నగర్ నందు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించియున్నారు.

కావున గౌరవ మంత్రి వర్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాస్ గారి ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనా తయారు చేయగా రూ.61.00 లక్షలు వచ్చియున్నది.

అంచనా విలువ రూ.

61.00 లక్షల రూపాయలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కోరుచు కౌన్సిల్ ప్రియంబులు వారి ఆమోదమునకు ఉంచడమైనది.

| Sl.No | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | 45 వ డివిజన్ నందు రోటరీ నగర్ నందు కమ్యూనిటి హాల్ ఏర్పాటు చేయుట.<br>కమ్యూనిటి హాల్ విస్తీర్ణం : 18.00 x 12.00మీటర్లు<br>టాయిలెట్ బ్లాక్ : 5.00 x 3.00 మీటర్లు | 61.00 |
| | మొత్తము | 61.00 |

(Rc.E6-118683/2014)

7/638- విజయవాడ నగరపాలక సంస్థ కు చెందిన వివిధ కమర్షియల్ కాంప్లెక్సుల నందు గల షాపులను లీజకు కేటాయించునపుడు మరియు 3 సంవత్సరముల లీజు కాలము ముగిసిన తదుపరి లీజు రెన్యువల్ చేయునపుడు G.O.Ms.No.56, M.A & U.D. Department, Dt.05-02-2011 నందు నిర్దేశించిన ప్రకారము 1) భూమి మరియు భవనము యొక్క మార్కెట్ విలువలో 10% ధర (రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు), 2) భవన సముదాయము పరిసర ప్రాంతములో కొనసాగుచున్న అద్దె విలువ మరియు 3) ప్రస్తుతము కొనసాగుచున్న అద్దెపై 33 1/3% పెంపులలో ఏది ఎక్కువైతే ఆ మొత్తమును అద్దెగా నిర్ణయించుట జరుగుచున్నది.

ఇప్పటి వరకు షాపులను కేటాయింపు కొరకు A.P. Municipalities (Regulation of Receipts & Expenditure) Rules, 1968 నందలి Rule-12 ప్రకారము మరియు G.O.Ms.No.56, AM& UD Department, Dt.05-02-2011 నందు నిర్దేశించిన ప్రకారము 1) భూమి మరియు భవనము యొక్క మార్కెట్ విలువలో 10% ధర (రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు), 2) భవన సముదాయము పరిసర ప్రాంతములో కొనసాగుచున్న అద్దె విలువ మరియు 3) ప్రస్తుతము కొనసాగుచున్న అద్దెపై 33 1/3% పెంపును అద్దెగా నిర్ణయించుట జరుగుచున్నది.

కానీ, గౌరవ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు వారు W.A.No.676/2017 కేసులో ది.16-06-2017న వెలువరించిన తీర్పు నందు A.P. Municipalities (Regulation of Receipts & Expenditure) Rules, 1968 నందలి Rule-12 (4) కు G.O.Ms.No.56, MA& D DepartmentU, Dt.05-02-2011 నందు జారీ చేసిన సవరణలు మునిసిపల్ కార్పోరేషన్స్ కి వర్తించవని ఉత్తర్వులు జారీచేసినారు. అందుపై విజయవాడ నగరపాలక సంస్థ నందు గల షాపులను లీజుకు కేటాయించునపుడు మరియు లీజులను రెన్యువల్ చేయు సందర్భములో లీజు అద్దెను నిర్ణయించుటకు పాటించవలసిన విధానము గురించి మార్గ దర్శకములు జారీ చేయవలసినదిగాను మరియు సదరు మార్గ దర్శకములు జారీ చేయు లోపుగా G.O.Ms.No.56, MA&UD Department, Dt.05-02- 2011 నందు జారీ చేసిన

ఉత్తర్వులకు పూర్వము అనుసరించిన విధానము ప్రకారము అనగా, 1) భవన పరిసరములలో కొనసాగుచున్న అద్దె విలువ మరియు 2) ప్రస్తుతము సదరు ప్రాంగణమునకు చెల్లించుచున్న అద్దెపై 33 1/3% పెంపుదలలలో అత్యధికముగా వున్న మొత్తమును అద్దె విలువగా నిర్ణయించుటకు అనుమతించవలసినదిగా ఈ కార్యాలయపు లేఖ Rc.N1-117843/2021, dt.21-10-2021 నందు ప్రభుత్వము వారిని కోరడమైనది. కానీ, ప్రభుత్వము వారి నుండి ఏ విధమైన ఉత్తర్వులు అందియుండలేదు.

అందుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారి నుండి లీజు అద్దె నిర్ణయించు విషయములో మార్గ దర్శకములు / ఉత్తర్వులు అందువరకు A.P. Municipalities (Regulation of Receipts & Expenditure) Rules, 1968 నందలి Rule-12 (4) ప్రకారము పూర్వము అనుసరించిన విధముగా అనగా, 1) భవన పరిసరములలో కొనసాగుచున్న అద్దె విలువ మరియు 2) ప్రస్తుతము సదరు ప్రాంగణమునకు చెల్లించుచున్న అద్దెపై 33 1/3% పెంపుదలలో అత్యధికముగా వున్న మొత్తమును అద్దె విలువగా నిర్ణయించి లీజు అద్దె అప్ సెట్ వాల్యూగా నిర్ణయించి లీజులకు కేటాయించుట మరియు లీజు రెన్యువల్ చేయుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(N1-117843/2021 – E.No.909813)

8/639- శ్రీమతి కే. హేప్సిబా విక్టర్, హెల్త్ ఎడ్యుకేటర్ గారిని ఫారన్ సర్వీస్ క్రింద విజయవాడ నగరపాలక సంస్థ లోని DSO పోస్టు నందు నియమించుటకు మెడికల్ & హెల్త్ డిపార్ట్మెంట్, వారిని కోరుటకు అనుమతి కోరుచూ స్థాయి సంఘము వారి ముందుంచగా, స్థాయి సంఘము వారు వారి తీర్మానము నెం.S.C.R.No.SC/2021-2022/7/96, Dt.05.11.2021 నందు కౌన్సిల్ సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించినందున సదరు విషయమును కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

శ్రీమతి కే. హేప్సిబా విక్టర్, హెల్త్ ఎడ్యుకేటర్ గారు తను గతంలో జగ్గయ పేటలోని కమ్యూనిటి హెల్త్ & న్యూట్రిషన్ సెంటర్ నందు పని చేసినాననియు, ప్రస్తుతం హెల్త్ ఎడ్యుకేటర్ గా మెడికల్ & హెల్త్ డిపార్ట్మెంట్, నందు పని చేయుచున్నాననియు, తన కుమార్తెకు ఆక్సిడెంట్ కారణంగా విజయవాడ నందు ట్రీట్మెంట్ తీసుకొనుట, మరియు ఆమెకు సహాయంగా ఉండవలసిన అవసరం ఉన్నందున, తన పరిస్థితుల దృష్ట్యా తనను విజయవాడ నగర పాలక సంస్థ నందలి ఎదైనా పోస్టు నందు ఫారన్ సర్వీస్ క్రింద నియమించవలసినదిగా కోరినారు.

నగర పాలక సంస్థ నందు డిసెంబర్ 2020 నుండి DSO పోస్టు ఖాళిగా ఉన్నది. సదరు DSO పోస్టు యొక్క జీతపు స్కేలు (28940-78910) మరియు హెల్త్ ఎడ్యుకేటర్ యొక్క జీతపు స్కేలు (28940-78910) సమానంగా ఉన్నందున మరియు శ్రీమతి కే. హేప్సిబా విక్టర్, హెల్త్ ఎడ్యుకేటర్ గారు తన జీతము ఇదివరకే 010 ట్రెజరీ హెడ్ ఆఫ్ ఎకౌంటు నుండి పొందుచున్నందున వారికి చెల్లించు జీత భత్యములకు సంబంధించిన నగర పాలక సంస్థ ఎటువంటి భారము వహించినవసరము లేదు.

కావున, శ్రీమతి కే. హేప్సిబా విక్టర్, హెల్త్ ఎడ్యుకేటర్ గారిని ఫారన్ సర్వీస్ క్రింద విజయవాడ నగర పాలక సంస్థ లోని DSO పోస్టు నందు నియమించుటకు మెడికల్ & హెల్త్ డిపార్ట్మెంట్, వారిని కోరుటకు అనుమతించుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(C1-105272/2021, E.No-879964)

9/640- స్థాయి సంఘము వారి తీర్మానము నెం.104/2021-22, తేది.05-11-2021ను చదవడమైనది.

విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని సర్కిల్-3 ఏరియాలో నైట్ శానిటేషన్ నందు పనిచేయుచున్న దేవర రామలక్ష్మి ది.01-11-2021న విధులు నిర్వహించుచుండగా ఉదయం 01:45 ని.లకు వెనుక నుండి లారీ వచ్చి గుద్దడముతో ప్రమాదానికి గురై సంఘటనా స్థలములోనే మరణించటం జరిగినది.

దేవర సౌజన్య తన తల్లి దేవర రామలక్ష్మి ప్రమాదానికి గురై మరణించినందున, తన తండ్రి గ్రుడ్డి వాడు అగుటవలన మరియు ఐదుగురు పిల్లలు ఉన్నందున మానవతా ధృక్పదంతో నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) క్రింద రూ.10,00,000/-లు, ఒక ఇళ్ళు మరియు అవుట్ సోర్సింగ్ పద్ధతిపై ఒక ఉద్యోగము కల్పించవలసినదిగా కోరియున్నది.

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.25 (FINANCE (HR.I-Plg. & Policy Dt.18-02-2019 ప్రకారము ఎవరైనా కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ వర్కర్ విధులుయందు ప్రమాదానికి గురై మరణించిన రూ.5,00,000/లు (ఐదు లక్షలు రూపాయలు) నష్ట పరిహారముగా (ఎక్స్ గ్రేషియా) గా చెల్లించవచ్చునని తెలిపియున్నారు. కావున, సదరు ప్రభుత్వము వారి ఉత్తర్వులు ప్రకారము రూ.5,00,000/లు (ఐదు లక్షలు రూపాయలు) నష్ట పరిహారముగా (ఎక్స్ గ్రేషియా), JNNURM పధకము క్రింద ఒక ఇంటిని ఉచితముగా ఇవ్వటం గురించి మరియు చనిపోయిన వారి స్థానములో వారి కుమార్తె దేవర సౌజన్యనకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగము కల్పించుటకుగాను మరియు చనిపోయిన వారి కుటుంబసభ్యుల అభ్యర్ధన మేరకు G.O.Ms.No.25 (FINANCE (HR.I-Plg. & Policy Dt.18-02-2019 ప్రకారము రూ.5,00,000/-లు (ఐదు లక్షలు రూపాయలు) తో పాటుగా అదనముగా మరియొక రూ.5,00,000/-లు (ఐదు లక్షలు రూపాయలు) మొత్తము రూ.10,00,000/-లు (పదిలక్షలు) ఆమె భర్త అయిన శ్రీ సన్యాసి అప్పడు గారికి చెల్లించుటకు గాను తగు నిర్ణయం చేయవలసినదిగా స్థాయి సంఘము వారిని కోరగా, స్థాయి సంఘము వారి తీర్మానము నెం.104/2021-22, Dt.05-11-2021 నందు ప్రభుత్వము వారి ఉత్తర్వుల ప్రకారము ఎక్స్ గ్రేషియా రూ.5,00,000/లు (ఐదు లక్షలు రూపాయలు) చెల్లించుటకు తీర్మానించుచూ, అదనముగా ఎక్స్ గ్రేషియా రూ.5,00,000/లు (ఐదు లక్షలు రూపాయలు) చెల్లింపు, ఇళ్ళు కేటాయింపు మరియు ఉద్యోగమునకు సంబంధించిన అంశముల విషయమై కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

సదరు స్థాయి సంఘము వారి తీర్మానము ప్రకారము దేవర రామలక్ష్మి చనిపోయిన అవుట్ సోర్సింగ్ వర్కర్ గారి భర్త శ్రీ సన్యాసి అప్పడు గారికి అదనముగా మరియొక రూ.5,00,000/లు (ఐదు లక్షలు రూపాయలు) ఎక్స్ గ్రేషియా, ఇళ్ళు కేటాయింపు మరియు ఉద్యోగమును కేటాయించు విషయములో తగు నిర్ణయము చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఎఫ్15-118564/2021)

10/641- కౌన్సిల్ వారి తీర్మానం నెంబర్ 96/2020-21 తేది.19.12.2020 మరియు స్థాయి సంఘము వారి తీర్మానము నెం.110/2021-22, తేది.05.11.2021లను చదవడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని సర్కిల్-1 ఏరియాలో 29వ శానిటరీ డివిజను యందు నాగరత్నమ్మ డ్వాక్రా మహిళా గ్రూపు (గ్రూపు కోడ్ నెం.307) నందు డ్వాక్రా వర్కరుగా పని

చేయుచున్న తాడిశెట్టి సామ్రాజ్యం ది.18-10-2020న విధులకు హాజరగుతున్న సమయములో ఉదయం 6 గంటలకు ప్రమాదానికి గురై సంఘటనా స్థలము లోనే మరణించటం జరిగినది.

శ్రీమతి తాడిశెట్టి రమాదేవి, తన అత్త తాడిశెట్టి సామ్రాజ్యం ప్రమాదానికి గురై మరణించినందున, కుటుంబములో ఎవ్వరూ లేనందున మానవతా దృక్పదంతో నష్ట పరిహారముగా (ఎక్స్ గ్రేషియా) మరియు ఒక ఇళ్ళు ఇప్పించవలసినది గా కోరియున్నారు.

అందు పై 29వ డివిజను నందు డ్వాక్వా వర్కరుగా పని చేయుచున్న తాడిశెట్టి సామ్రాజ్యం ది.18-10-2020 న ట్రాక్టరు ప్రమాదానికి గురై సంఘటనా స్థలము లోనే మరణించినందున వారి కోడలైన శ్రీమతి తాడిశెట్టి రమాదేవి గారికి G.O.Ms.No.25 (FINANCE (HR.I-Plg. & Policy dt.18-02-2019 ప్రకారము రూ.5,00,000/లు (ఐదు లక్షలు రూపాయలు) నష్ట పరిహారముగా (ఎక్స్ గ్రేషియా) గా కౌన్సిల్ వారి తీర్మానం నెంబర్ 96/2020-21 తేది. 19.12.2020 ప్రకారము చెల్లించడం జరిగినది.

ది.03-11-2021న 29వ డివిజను నందు డ్వాక్వా వర్కరుగా పని చేయుచున్న తాడిసెట్టి సామ్రాజ్యం ప్రమాదానికి గురై సంఘటనా స్థలములోనే మరణించినందున ఆమె కుమార్తె శ్రీమతి కలవకొల్లు దుర్గ తనకు ఒక ఇంటిని కేటాయించవలసినదిగా కోరియున్నారు. సదరు అంశమును స్థాయి సంఘము వారి ముందుంచగా, స్థాయి సంఘము వారి తీర్మానము నెం. 110/2021-22, తేది.05.11.2021 నందు సదరు అంశమును కౌన్సిల్ సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించియున్నారు.

కావున, తాడిశెట్టి సామ్రాజ్యం చనిపోయిన అవుట్ సోర్సింగ్ వర్కర్ గారి కుమార్తె శ్రీమతి కలవకొల్లు దుర్గ గారికి JNNURM పథకము క్రింద ఒక ఇంటిని ఉచితముగా ఇచ్చుట కొరకు తగు నిర్ణయం చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఎఫ్15-126020/2016)

11/642- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నందు కండక్టర్ గా పని చేయుచున్న శ్రీమతి జె.నాగలక్ష్మి, కండక్టర్ గారు తన అర్జీలు తేది: ది:16-07-2020 మరియు 05-10-2021ల యందు తాను అనారోగ్య కారణము వలన ప్రజారవాణా సంస్థలో పని చేయలేకపోవుచున్నానని, కావున, తనను విజయవాడ నగరపాలక సంస్థ నందు డేప్యూటేషన్ పై పనిచేయుటకు అనుమతించవలసినదిగా అభ్యర్ధించియున్నారు. శ్రీమతి జె.నాగలక్ష్మి, కండక్టర్ వారు అర్జీతో పాటు సంబంధిత డిపార్టుమెంటు వారి నుండి నిరభ్యంతర ధృవీకరణ సర్టిఫికెట్, చివరిసారిగా పొందిన జీతభత్యముల సర్టిఫికెట్ ను, ప్రస్తుత వేతన స్థిరీకరణ, విద్యార్హతలు, మెడికల్ సర్టిఫికెట్లు, సర్వీస్ రిజిస్టర్ జిరాక్స్ లను జతపరచినారు. తన పరిస్థితుల దృష్ట్యా తనను విజయవాడ నగర పాలక సంస్థ నందలి ఎదైనా పోస్టు నందు నియమించవలసినదిగా కోరినారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ది:01-01-2020 నుండి ప్రజా రవాణా సంస్థగా పేరు మార్చబడినది. అట్టి ప్రజారవాణా సంస్థలో పని చేయుచున్న ఉద్యోగులకు ప్రభుత్వము వారే నేరుగా 010 పద్దు ద్వారా జీతభత్యములు చెల్లించుచున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజారవాణా సంస్థలో పని చేయుచున్న ఉద్యోగులు ఏదేని కారణం చేత ప్రభుత్వ/ ప్రభుత్వ రంగ సంస్థలలో పని చేయుటకు ఆసక్తి కలిగియుండి వారు పని చేయుచున్న డిపార్టుమెంటు నుండి డేప్యూటేషన్ పై వెళ్ళుటకు ఎగ్జిక్యుటివ్ డైరెక్టర్ (A), A.P.S.R.T.C.వారిచే నిరభ్యంతర ధ్రువీకరణ సర్టిఫికెట్ ద్వారా వారు నెం.P2/813(31)/2020-PO-1, తేది:25-05-2020 ద్వారా

నోటిఫికేషన్ ను జారీ చేసియున్నారు. ఈ నోటిఫికేషన్ నుననుసరించి సంబంధిత ఉద్యోగి 55 సంవత్సరాల వయస్సు పై బడిన వారైయుండి, మెడికల్ సర్టిఫికేట్ ను పొందుపరచిన పిదప డేప్యూటేషన్ పై పనిచేయు అవకాశము కలదని పేర్కొనబడినది.

విజయవాడ నగరపాలక సంస్థ నందు పనిచేయు సిబ్బందికి జి.నెం .ఓ.81 ,MA & UD (D2) Dept. తేది.15-02-2019 ప్రకారము ట్రెజరీ నుండి 010ద్వారా పద్దు ది:01-04-2019 నుండి జీత భత్యములు చెల్లించుటకు ప్రభుత్వం వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు.

అందుపై, సబార్డినేటు సర్వీసు రూల్సు 1996, 31, 32 (A) మరియు 35 ననుసరించి మరియు నగరపాలక సంస్థ చట్టం 137, 139 ననుసరించి సదరు శ్రీమతి జె.నాగలక్ష్మి, కండక్టర్ వారి సర్వీసును, ఆమె ప్రస్తుతము పని చేయుచున్న టైమ్ స్కేలుకు సమాన స్కేలు గల పోస్టు నందు ఉద్యోగములోనికి డిప్యూటేషన్ పై ఫారన్ సర్వీస్ క్రింద తనను సంబధిత శాఖ నుండి నిరభ్యంతర ధృవీకరణ సర్టిఫికెట్ మరియు జీత భత్యాలను 010 పద్దు ద్వారా వారి డిపార్టుమెంటు నందు (డ్యూటీ సర్టిఫికేట్ సమర్పించిన పిదప) పొందే షరతుపై విజయవాడ నగర పాలక సంస్థ నందు నియమించుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.C3-114365/2020)

12/643- విజయవాడ నగరపాలక సంస్థ స్పోర్ట్స్ సెక్షన్ నందు వర్కర్ గా పాండు యువజన సంఘము నుండి పని చేయుచున్న శ్రీ యం.కనకరాజు గారు ది:17-10-2020న బైక్ ఆక్సిడెంట్ కు గురై ది:19-10-2020న హెల్ప్ హాస్పిటల్ నందు మరణించినారనియు, అందుచేత ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.25 (ఫైనాన్సు), తేది:18-12-2019 ననుసరించి ప్రమాదవశాత్తు మరణించిన కాంట్రాక్టు ఉద్యోగి కుటుంబమునకు చెల్లించవలసిన పరిహారము రూ.5,00,000/-లు తనకు చెల్లించవలసినదిగా మరణించిన శ్రీ యం.కనకరాజు గారి భార్య శ్రీమతి జె.అరుణ కుమారి గారు ది:05-02-2021న గల అర్జీలో కోరుతూ, స్టేషన్ హౌస్ ఆఫీసర్ వారు జారీ చేసిన FIR రిపోర్టును, డెత్ సర్టిఫికెట్ ను మరియు ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్ ను జతపరిచినారు. మరియు ఎంక్వైరీ ఆఫీసరు గారు ఎంక్వైరీ రిపోర్ట్ నందు యం.కనకరాజు, గ్రూప్ వర్కర్ (పాండు యువజన సంఘము) గారు ది:17-10-2020న బైక్ ఆక్సిడెంట్ జరిగి ది:19-10-2020న హెల్ప్ హాస్పిటల్ నందు మరణించినారని తెలియజేసినారు.

అందుపై, సదరు అర్జీని పరిశీలించగా పై ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగికి ఎక్స్-గ్రేషియా చెల్లించవలసిన సందర్భములో, సదరు ఉద్యోగి మరణించిన మూడు మాసముల లోపల ఆఫీసునకు అర్జీ దాఖలు చేయవలసియున్నది. కానీ సదరు ఉద్యోగి భార్య 27 రోజులు ఆలస్యముగా అనగా ది:19-01-2021కి బదులుగా ది:15-02-2021న ఈ కార్యాలయమునకు అర్జీ దాఖలుపరుచుట జరిగినది.

కావున, మానవతాదృక్పథముతో 27 రోజులు ఆలస్యకాలమును మన్నించుచు మరణించిన కాంట్రాక్టు ఉద్యోగి శ్రీ యం.కనకరాజు గారికి రూ.5,00,000/-లు ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి ఎక్స్-గ్రేషియా చెల్లించుటకు అనుమతించుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(ఆర్.సి.సి6-120560/2021)

13/644- శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ డివిజన్ కార్పోరేటర్ గారు యన్.టి.ఆర్. కాంప్లెక్స్ నందలి మొదటి మరియు రెండవ అంతస్తులలో గల షాపులు చాలా వరకు ఖాళీగా వున్నందున ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ మరియు నెలసరి అద్దె ఎక్కువగా నిర్ణయించుట వలన ఓపెన్ ఆక్షన్ నందు పాల్గొనుటలేదనియు అందు కారణముగా గుడ్ విల్ మరియు నెలసరి అద్దె తగ్గించి టెండర్లు పిలువవలసినదిగా చేసిన ప్రతిపాదన పై ఆఫీసు రిమార్కులు కోరిన కౌన్సిల్ వారి తీర్మానము నెం.MC/2021-2022/243, Dt.17-04-2021ను చదవడమైనది.

అందుపై తెలియజేయునదేమనగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు G.O.Ms.No.21, M.A. & U.D. (J2) Department dt. 18-01-2013 నందు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారము నిర్మాణము చేయబడిన ఏరియా మరియు నిర్మాణమునకు అయిన ఖర్చు ప్రాతిపదికన లెక్కించి గుడ్ విల్ అప్ సెట్ వాల్యూ మరియు నెలసరి అద్దె నిర్ణయిస్తూ షాపులకు టెండర్-కం-ఓపెన్ ఆక్షన్ నిర్వహించబడుచున్నది. సదరు టెండర్ల నందు మూడు పర్యాయములు ఎవరూ పాల్గొనని యెడల సదరు విషయమును కౌన్సిల్ వారి తీర్మానముతో గుడ్ విల్ అప్ సెట్ వాల్యూ మరియు నెలసరి అద్దె తగ్గించుటకు రాష్ట్ర ప్రభుత్వము వారికి ప్రతిపాదనలను పంపబడును.

కావున, పై రిమార్కులను కౌన్సిల్ వారి సమాచార నిమిత్తము వుంచడమైనది.

(Rc.N3-118161/2021 – E.No.912084)

14/645- శ్రీ బాలి గోవింద్, 36వ డివిజన్ కార్పోరేటర్ గారు గాంధీ నగర్ నందలి రాజగోపాలాచారి మార్కెట్ స్థానములో అండర్ పార్కింగ్ సౌకర్యముతో కూడిన బహుళ అంతస్థు మోడరన్ మార్కెట్ నిర్మాణము చేపట్టవలసినదిగా చేసిన ప్రతిపాదనపై ఆఫీసు రిమార్కులు కోరిన కౌన్సిల్ తీర్మానము నెం.MC/2021-2022/178, Dt.17-04-2021ను చదవడమైనది.

అందుపై తెలియజేయునదేమనగా, రాజగోపాలాచారి మార్కెట్ నందలి ప్రస్తుత భవనము స్థానములో నూతనముగా వాణిజ్య సముదాయ నిర్మాణము చేపట్టుటకుగాను ప్రస్తుతము అందు గల కూరగాయ వర్తకులను జింఖానా గ్రౌండ్స్ నందు తాత్కాలిక షెడ్లు నిర్మాణము చేసి అక్కడికి తరలించుటకు చర్యలు గైకొనబడుచున్నవి. ప్రస్తుతము సదరు తాత్కాలిక షెడ్ల నిర్మాణము తుది దశలో వున్నందున, నిర్మాణము పూర్తి అయిన వెంటనే తాత్కాలిక కేటాయింపు చేసి తదుపరి శిధిలావస్థలో వున్న కట్టడములను తొలగించి అందు నూతన వాణిజ్య సముదాయ నిర్మాణము చేపట్టబడునని కౌన్సిల్ వారి సమాచార నిమిత్తము వుంచడమైనది.

(Rc.N3-118162/2021 – E.No.912086)

15/646- శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ డివిజన్ కార్పోరేటర్ గారు సి.వి.ఆర్. కాంప్లెక్స్ నందలి కళ్యాణమండపము గత 2 సంవత్సరములుగా నగరపాలక సంస్థ ఆధ్వర్యములో నిర్వహించబడుచున్నందున టెండర్లు పిలువవలసినదిగా చేసిన ప్రతిపాదన పై ఆఫీసు రిమార్కులు కోరిన కౌన్సిల్ వారి తీర్మానము నెం.MC/2021-2022/553, Dt.30-09-2021ను చదవడమైనది.

అందుపై తెలియజేయునదేమనగా, సి.వి.ఆర్. కాంప్లెక్స్ నందలి ఆడిటోరియమును పూర్వపు లీజుదారు నుండి స్వాధీనపరచుకొనిన దరిమిలా వారు గౌరవ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు నందు దాఖలు చేసిన రిట్ పిటిషన్ నెంలు.46918/2018 & 33562/2018 నందు యధాతధ స్థితి (status-quo) లో కొనసాగించవలసినదిగా జారీ చేసిన ఆదేశముల మేరకు సదరు ఆడిటోరియమును విజయవాడ నగరపాలక సంస్థ నిర్వహించుచున్నది.

అంతేకాకుండా, ప్రజారోగ్య అత్యవసర పరిస్థితులు ఏర్పడినపుడు Disaster Management Act, 2005 మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా మరియు యితర ఉన్నత అధికారుల ఆదేశముల మేరకు Covid-19 మొదటి ఫేజ్ నందు Covid Treatment Centre ఏర్పాటు చేయుటకు M/s. ఆంధ్రా హాస్పిటల్స్ (విజయవాడ) ప్రైవేటు లిమిటెడ్ వారికి 6 నెలల పాటు నెలసరి అద్దె రూ.3,47,760/-లు చెల్లించు ప్రాతిపదికపై మరియు Covid-19 రెండవ ఫేజ్ నందు విజయవాడ నగరపాలక సంస్థ రెగ్యులర్ ఉద్యోగులు / వార్డ్ సెక్రటరీలు / వార్డు వాలంటీరులు / అధికారులు / కార్పోరేటరులు మరియు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం దృష్ట్యా Nimra Hospitals, Ibrahimpatnam, Vijayawada వారు M/s.Vera Smart Healthcare Pvt. Limited వారి సహకారముతో Covid Treatment Centre ఏర్పాటు చేసి 3 నెలల పాటు చీఫ్ మెడికల్ ఆఫీసరు ఆఫ్ హెల్త్, విజయవాడ నగరపాలక సంస్థ వారి సూచనల మేరకు నిర్వహణను వారు చూచుకొనునట్లు మరియు బిల్డింగ్ కేటాయింపు విజయవాడ నగరపాలక సంస్థ ఏర్పాటు చేయు ప్రాతిపదికపై కేటాయింపు చేయడమైనది. తదుపరి సదరు ఆడిటోరియమును మూడవ ఫేజ్ నందు అవసరమైన యెడల Covid Treatment Centre ఏర్పాటు చేయుటకు సిద్ధముగా వుంచడమైనది.

కావున, పై రిమార్కులను కౌన్సిల్ వారి సమాచార నిమిత్తము వుంచడమైనది.

(Rc.N3-118164/2021 – E.No.912083)

16/647- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 51, 53 మరియు 54 డివిజన్ పరిధి లో గల గణపతిరావు రోడ్ అధిక వర్షాల వల్ల రోడ్ పూర్తిగా పాడైనది. పాడై పోయిన రోడ్ స్థానములో కొత్తగా సి.సి. రోడ్ మరియు ఇరుపక్కల పుట్ పాత్ లు నిర్మించుటకు అంచనాలు తయారుచేయవలసిందిగా ఉన్నతాధికారులు ఆదేశించినారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2021-22 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ. 199.90 లక్షలు వచ్చియున్నది.

అంచనా విలువ రూ. 199.90 లక్షల రూపాయలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

| Sl.No | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | 51, 53 మరియు 54 డివిజన్ పరిధి లో గల గణపతిరావు రోడ్ నెహ్రూ బొమ్మ సెంటర్ నుండి బి.ఆర్.పి. రోడ్ వరకు సి.సి. రోడ్ గా ఆధునికరించుటకు<br>రోడ్ పొడవు : 500.00 మీటర్లు<br>రోడ్ వెడల్పు : 2 x 7.00 = 14.00 మీటర్లు మరియు<br>రోడ్ కు ఇరువైపుల 1.80 మీటర్లు వెడల్పు ఫూట్ పాత్ | 199.90 |
| | మొత్తము | 199.90 |

(Rc.E6-120787/2021)

17/648- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 37 వ డివిజన్ నందు గల పులిపాటి వారి వీధి మరియు రామ్ గోపాల్ వీధి జంక్షన్ రజక పేట స్కూల్ పాడైపోయిన షెడ్ స్థానములో షాపింగ్ కాంప్లెక్స్ మరియు లైబ్రరి ఏర్పాటుకు జి+2 బిల్డింగ్ నిర్మించుటకు అంచనాలు తయారు చేయవలసిందిగా ఉన్నతాధికారులు ఆదేశించినారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2021-22 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ. 198.57లక్షలు వచ్చియున్నది.

అంచనా విలువ రూ. 198.57 లక్షల రూపాయలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

| Sl.No | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | 37 వ డివిజన్ నందు గల పులిపాటి వారి వీధి మరియు రామ్ గోపాల్ వీధి జంక్షన్ వద్ద రజక పేట స్కూల్ పాడైపోయిన షెడ్ స్థానములో షాపింగ్ కాంప్లెక్స్ మరియు లైబ్రరి ఏర్పాటుకు<br>బిల్డింగ్ విస్తీర్ణం : 3 x 2300 = 6900.00 చదరపు అడుగులు | 198.57 |
| | మొత్తము | 198.57 |

(Rc.E6-120786/2021)

18/649- విజయవాడ నగర పరిధిలోని 45వ డివిజన్ విద్యాధరపురం, రెవెన్యూ గ్రామము లోని R.S.No.19/1, 19/2A, లో గల 5330.80 చ.గజముల విస్తీర్ణము గల భూమిని పార్కు వినియోగము నుండి నివాస వినియోగము గా మార్పు చేయవలసినదిగా కోరుతూ శ్రీ సామా వెంకట స్వామి మరియు 9 మంది ఇతరులు కలిసి ధఖలు పర్చిన ధరఖాస్తు కౌన్సిల్ వారి సమాచార నిమిత్తము ఉంచడమైనది.

అందుపై, సదరు ప్రతిపాదిత భూ వినియోగ మార్పిడి పై టౌన్ ప్లానింగ్ విభాగము వారి రిమార్కులు కోరగా, సదరు ప్రతిపాదిత భూమి విద్యాధరపురం, రెవెన్యూ గ్రామము లోని R.S.No.19/1, 19/2A, లో అని, టౌన్ సర్వేయర్ వారి రిపోర్ట్ ననుసరించి, భూమి విస్తీర్ణము 4228 చ.గజములు మాత్రమే ప్రైవేటు భూమి కలదని మిగిలిన 1102.80 చ.గజముల స్థలము అర్బన్ ల్యాండ్ సీలింగ్ లో గలదని టౌన్ సర్వేయరు గారి రిమార్కుల నందు తెలిపియున్నారు. మరియు దీనికి సంబంధించిన ప్లానులు, FMB , ఆర్.ఎస్.ఆర్ కాపీలు టౌన్ సర్వేయరు గారి రిమార్కులతో జత పర్చియున్నారు.

విజయవాడ నగర పాలక సంస్థ ఆమోదిత మాస్టర్ ప్లాన్ (జి.ఓ.ఎం.ఎస్ నెంబరు: 674 ఎం.ఏ & యు.డి డిపార్టుమెంట్, తేది: 29-12-2006) ప్రకారము సదరు ప్రతిపాదిత భూవినియోగము, పార్కు వినియోగముగా గుర్తించబడి యున్నదని, ధరఖాస్తు దారు, సదరు భూమిని నివాస వినియోగగా మార్పు చేయుటకు ప్రతిపాదించి యున్నారని టౌన్ ప్లానింగ్ సిబ్బంది తమ రిమార్కుల నందు తెల్పియున్నారు.

ప్రతిపాదిత భూ వినియోగ మార్పిడికి సంబంధించి మాస్టర్ ప్లాన్ నందు ఏదైనా మార్పు చేయవలెనన్న కౌన్సిల్ వారి ఆమోదముతో ప్రభుత్వము వారి ఆమోదము పొందవలసి ఉన్నదనియు, రెవెన్యూ శాఖ నుండి భూ మార్పిడి చేసుకొను షరతు నకు లోబడి, భూ వినియోగ మార్పిడి ప్రతిపాదనకు కొరకు కౌన్సిల్ వారి ఆమోదముతో APMRUD Act ననుసరించి AMRDA వారి ద్వారా ప్రభుత్వము వారికి ప్రతిపాదనలు పంపవలసియున్నదని తెలియజేయటమైనది.

కావున, విజయవాడ నగర పరిధిలోని 45వ డివిజన్ విద్యాధరపురం, రెవెన్యూ గ్రామము లోని R.S.No.19/1, 19/2A, లో టౌన్ సర్వేయరు గారి రిపోర్టు ప్రకారము గల 4228 చ.గజములు విస్తీర్ణము గల భూమిని పార్కు వినియోగము నుండి నివాస వినియోగము గా మార్పు చేయుటకు గాను గౌరవ కౌన్సిల్ వారి అభిప్రాయము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(ఆర్.సి.జి1-నెం.100521/2021)

19/650- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-1 పరిధిలో , వించిపేట 54వ డివిజన్ (పాత 36వ డివిజన్) లో జి+1 బిల్డింగ్ (గ్రౌండ్ ఫ్లోర్ కూరగాయల మార్కెట్ మరియు ఫస్ట్ ఫ్లోర్ ఇ- సేవ), జీ.ఓ ఏ.పి గ్రాంట్ తో నిర్మించుటకు రూ.39.40 లక్షలు మంజూరు చేసినారు మరియు సదరు జి+1 బిల్డింగ్ నిర్మించుటకుగాను కాంట్రాకర్ M/s. ABI Engineering Works వారికి టెండర్ 4.85% excess కు అప్పగించుట జరిగినది.

1. పై పనిని చేపట్టి ది. 27.01.2021 నాడు పనిని పూర్తిచేయుట జరిగినది ఈ పని పూర్తిచేయుట గాను మొత్తము అయిన ఖర్చు రూ.38,47,135/-.
2. M/s ABI Engineering Works వారికి కొంత పని చేసిన తదుపరి మొదటి బిల్లు నిమిత్తము జీ.ఓ ఏ.పి గ్రాంట్ ద్వారా రూ.23,97,170/- చెల్లించుట జరిగినది.
3. పని పూర్తి అయిన తరువాత ఫైనల్ బిల్ తయారు చేసి అకౌంట్స్ సెక్షన్ కు పంపుట జరిగినది.
4. అకౌంట్స్ సెక్షన్ వారు జి.ఓ. ఆర్.టి. నెం. 101 MA & UD, తేది. 09.03.2016 ద్వారా రూ.2.96 కోట్లు మాత్రమే వచ్చినవి. వచ్చిన మొత్తమును ఖర్చు చేయుట జరిగినది అని అకౌంట్స్ ఆఫీసరు వారు N.F.P=75 నందు తెలియపరిచినారు.

కావున, M/s. ABI Engineering Works వారికీ చేలించవలసిన 2nd & ఫైనల్ బిల్ మొత్తము రూ.14,49,965/- విజయవాడ నగర పాలక సంస్థ జనరల్ నిధుల నుండి సదరు కాంట్రాక్టర్ వారికి చెల్లించుటకు అనుమతి కోరుతూ కౌన్సిల్ వారికి ముందుంచటమొయినది.

(Rc.E6-126055/2017)

**శ్రీ వెంకట సత్యనారాయణ, 18వ వార్డు మెంబరు మరియు YSRCP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

20/651- విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ కు అనుబంధముగా పని చేయుటకు ఈ దిగువ '11' ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

1) ఆర్థిక ఆడిట్ ప్రత్యేక కమిటీ
2) నగర సమగ్రాభివృద్ధి ప్రత్యేక కమిటీ
3) మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పథకాల ప్రత్యేక కమిటీ
4) విద్యా, సాంస్కృతిక వ్యవహారాల ప్రత్యేక కమిటీ
5) పారిశుద్ధ్యం, ఆరోగ్య ప్రత్యేక కమిటీ
6) క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ
7) మురికివాడల అభివృద్ధి ప్రత్యేక కమిటీ
8) మహిళాభ్యుదయ ప్రత్యేక కమిటీ
9) రోడ్లు, డ్రెయిన్లు, వంతెనలు, భవన నిర్మాణముల ప్రత్యేక కమిటీ
10) లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ
11) ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమిటీ

**శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:**

21/652- 15వ డివిజన్ గాయత్రీ రోడ్డులో గల ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులు తదుపరి హై స్కూల్ చదువుల నిమిత్తము సుదూరముగా ఉన్న సుబ్బరామయ్య స్కూల్, పటమట VMC బాయ్స్ స్కూల్ నకు వెళ్ళవలసి వస్తుంది మరియు ట్రాఫిక్ కూడా ఎక్కువగా పెరుగుట వలన విద్యార్థులకు ప్రమాదములు జరుగుచున్నవి.

కావున, విద్యార్థుల భవిష్యత్తు దృష్టి నందు ఉంచుకొని రఘు రోడ్డులో ఎలక్ట్రికల్ సబ్-స్టేషన్ ప్రక్కన గల గ్రౌండ్ లో హై స్కూల్ నిర్మాణమునకు తగు చర్యలు తీసుకోవలసినదిగా అధికారులను కోరుచూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి పుప్పాల నరస కుమారి, 21వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

22/653- 21వ డివిజన్ పరిధిలోని రణదివే నగర్ కరకట్ట ప్రాంతములోని కమ్యూనిటీ హాల్ మరమ్మత్తులు చేయవలసినదిగా కోరడమైనది.

**శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదనలు:**

23/654- రామలింగేశ్వరనగర్ రఘు రోడ్డులో సబ్-స్టేషన్ వద్ద గల ఖాళీ స్థలములో విద్యార్థులకు, యువకుల కోసం జిమ్ నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

24/655- రఘు రోడ్డులో కరంటు సబ్-స్టేషన్ వద్ద గల ఖాళీ స్థలంలో డ్వాక్వా సంఘాలకు ఆఫీస్ నిమిత్తము ఒక గది నిర్మాణము చేయవలసినదిగా (గ్రౌండ్, 1st ఫ్లోర్) ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి), 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

25/656- విజయవాడ నగరంలో పలు ప్రాంతాలలో కుక్కల బెడద ఎక్కువగా ఉన్నది. వాటి వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుచున్నారు. కొంతమంది చిన్నారులను మరియు వృద్ధాప్యంలో ఉన్న వారిని

కరవడం జరుగుతున్నది. అలా ఇబ్బంది పెట్టే ప్రాంతాలలో కార్పొరేషన్ వారిని పంపి వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

26/657- విజయవాడ పశ్చిమ నియోజక వర్గ పరిధి పంజా సెంటర్ దగ్గర ఉన్న ముజా ఫిర్ ఖానా ఉర్దూఘర్-కం-షాదిఖానా వక్ఫ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు పూర్తి చేసి ముస్లిం సోదరులకు ఉపయోగపడు విధంగా వినియోగం లోనికి తీసుకురావడానికి వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

27/658- విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా నిర్వహించబడు ప్రభుత్వ సంక్షేమ పధకాలు అమలు కార్యక్రమాలు మరియు వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంఖుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల నిర్వహణ సమయములో ప్రోటోకాల్ నిబంధనలు ప్రకారం ఆయా డివిజన్ల కార్పొరేటర్లకు తగిన ప్రాధాన్యతలు అమలు జరుపు విధంగా నగరపాలక సంస్థ ఉద్యోగ, అధికారులు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్, 12వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

28/659- 12వ డివిజన్ లో యున్న ట్రెజరీ ఎంప్లాయీస్ కాలనీ మెయిన్ రోడ్డుకు తూర్పున యున్న రోడ్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వేసియున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కూడా ఎక్కువ లోతులో లేకపోవుట వలన వాహనములు తిరిగినచో మరల పైపులు పాడగును. కావున వీలైనంత త్వరగా రోడ్డు వేయించవలసినదిగా కోరుచున్నాను.

29/660- 12వ డివిజన్ కరివేపాకు తోటలో ఉన్న మెయిన్ రోడ్డుకు దక్షిణముగా రెండు చిన్న రోడ్లు కొత్తగా ఏర్పడి యున్నవి. ఆ రెండు రోడ్లు మట్టి రోడ్లుగా యున్నవి. కావున ఆ రెండు రోడ్లకు ఎస్టిమేట్లు తయారు చేసి రోడ్లు వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వెంకట సత్యనారాయణ, 18 వ వార్డు మెంబరు మరియు YSRCP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

30/661- డివిజన్ నెం.17 మరియు18 డివిజన్లతో పాటు నగరములోని పలు డివిజన్ల లో దశాబ్దాల కాలము నుండి ఇతర రాష్ట్రముల ప్రజలు అనగా Rajasthan, Uttara Pradesh, Madhya Pradesh, Orrissa రాష్ట్రముల నుండి వలస వచ్చి జీవించుచున్నారు. వారికి రేషన్ కార్డు, ఆదార్ కార్డులతోపాటు ప్రభుత్వము నుండి వచ్చే సంక్షేమ పథకాలు కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చన్నగిరి రామమోహన రావు, 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

31/662- సి.కె.రెడ్డి రోడ్డు ఏలూరు కాలువ కర్మల భవనం నుంచి బుడమేరు వంతెన వరకు గల ఖాళీ స్థలం ఆకతాయిలకు, బ్లేడ్ బ్యాచ్ లకు అడ్డాగా మారింది. అక్కడ కొన్ని అసాంఘిక సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. అందువలన ఆ స్థలాన్ని అభివృద్ధి చేసి చిన్న సైజు శిల్పారామంగా గాని, పార్కుగా గాని, డివిజన్ లో రోడ్డుని ఆక్రమించుకొని పండ్ల వ్యాపారం చేసే వారికి గాని కేటాయిస్తే నగరపాలక సంస్థకు ఆదాయం వస్తుంది. వీటిలో ఏదో ఒక పనిని అభివృద్ధి చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

32/663- గత కౌన్సిలు సమావేశము నందు C.R.No.64/341, తేది.15-07-2021 ప్రతిపాదనలో బసవతారకనగర్ లోని అంతర్గత రోడ్లు మరియు సైడు కాలువలకు ప్రతిపాదన పెట్టడం జరిగింది. పొరపాటున అది రైల్వే స్థలం అనియూ, రైల్వే వారి అనుమతి కావాలి అనియూ సమాధానం చెప్పడం జరిగింది. నేను పెట్టిన ప్రతిపాదన క్రొత్త రోడ్ల గురించి కాదు. వున్న రోడ్లు పల్లమైనందున ఎత్తు పెంచవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను. కార్పోరేటర్లకు కేటాయించిన నిధుల నుంచి ఈ రోడ్లను, సైడు కాలువలను మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

33/664- అయోధ్యానగర్ మెయిన్ రోడ్ గుంతలమయమై స్పీడు బ్రేకర్లు సరిగా లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. వాటిని మరమ్మత్తులు చేయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

34/665- C.K.రెడ్డి రోడ్ నుంచి R.R.పేటకు వెళ్ళే బుడమేరు కట్ట రోడ్డులో వందలాది ట్రాక్టర్ల చెత్త, వ్యర్థాలు పోసి బుడమేరును పూడ్చేస్తున్నారు. చుట్టుప్రక్కల నివసించే ప్రజలు దుర్వాసనతో మరియు వాటికి ఆకతాయిలు నిప్పు పెట్టినప్పుడు వచ్చే పొగతో భరించలేకపోతున్నారు. వ్యర్థాలు పోయకుండా కంచె నిర్మించి, ప్రజలకు ఇబ్బంది రాకుండా తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

35/666- మిలీనియం ప్లస్ సిటీ అయిన విజయవాడలో గాలి నాణ్యతా ప్రమాణాలు పెంపొందించే నిమిత్తం రోడ్లకు ఇరువైపులా గల మార్జిన్లకు పేవర్ బ్లాక్స్ ఏర్పాటు చేయుట మరియు ఫుట్ పాత్ లు ఏర్పాటు చేయుటకు 13 రోడ్లను ప్రతిపాదించినారు. వాటిలో 32వ డివిజన్ రోడ్లు లేకపోవడం బాధాకరం. రామలింగేశ్వర పేట మెయిన్ రోడ్డును (Air quality improvement) రోడ్లలో చేర్చి సైడు మార్జిన్ ఫుట్ పాత్ లను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

36/667- 32వ డివిజన్ లో శాంతినగర్ పేదలు నివసించు ప్రాంతం. ఇక్కడ ఎక్కువగా 30, 40 గజములలో ఇళ్ళు కలవు. మీరు ఈ ప్రాంతవాసులకు చెత్తపన్ను రూ.120/-లు విధించినారు. ఇది స్లమ్ ఏరియా అయినందున రూ.30/-లు మాత్రమే విధించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీ వియ్యపు అమర్ నాథ్, 6వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

37/668- '6' వ వార్డు శానిటేషన్ సిబ్బంది చాలా తక్కువగా ఉన్నందున 10 మంది క్రొత్త వర్కర్లను ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

38/669- డివిజన్ లో పార్కు (Acharya Ranga Nagar) కి ప్రహరీ గోడ కట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

39/670- డివిజన్ లో చెత్త సమస్య ఎక్కువగా ఉంది. ఎక్కువ Vehicles డివిజన్ కి కేటాయించి trips ఎక్కువ వేసి సమస్య తీర్చే విధముగా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

40/671- Manor food plaza ప్రక్కన గల శ్యామ్ నగర్ రోడ్డు పాడైపోయి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. వెంటనే ఆ రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి), 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

41/672- 52వ డివిజన్ లోని కొండ ప్రాంతంలో ఉప్పరవాగు నందు 1.60 లక్షలు రూపాయలతో కడుతున్నటువంటి వాటర్ ట్యాంక్ పనులు కొద్ది కాలంగా జరుగుట లేదు. కావున వాటిని పూర్తి చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి పుప్పాల నరసకుమారి, 21వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

42/673- 21వ డివిజన్ పరిధిలోని పద్మావతి ఘాట్ దగ్గర శివాలయం ప్రక్క వీధిలో గల మాజీ కార్పొరేటర్ శ్రీ మేడా రాములు గారు రెండు పర్యాయములు పనిచేసి డివిజన్ అభివృద్ధికి కృషిచేసి యున్నారు. వారు దివంగతులైనారు. వారు ప్రజలకు స్థానిక అభివృద్ధికి చేసిన కృషిని, సేవలను దృష్టిలో వుంచుకొని స్థానిక ప్రజలు ఈ వీధికి మేడా రాములు గారి పేరు పెట్టవలసినదిగా అభ్యర్ధిస్తున్నారు.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు మరియు TDP ఫ్లోర్ లీడర్ గారు మరియు ఇతర వార్డు మెంబర్ల ప్రతిపాదన:**

43/674- 1983 నుండి 2005 వరకు ప్రభుత్వాలు పేద ప్రజల కోసం నిర్మించిన వివిధ రకాల స్కీముల క్రింద పేద, బడుగు బలహీన వర్గాలకు ఇళ్ళు కేటాయించటం జరిగినది. శ్రీ NT రామారావు గారి దగ్గర నుండి, శ్రీ YSR గారు, శ్రీ చంద్రబాబు గారి వరకు పేదల కోసం ఎన్నో లక్షల ఇళ్ళు కట్టించినారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రజలు ఆ ఇళ్ళల్లో నివసించుచూ జీవించుచున్నారు. అటువంటి ఇళ్ళకు జగన్ మోహన్ రెడ్డి గారి YSR రాష్ట్ర ప్రభుత్వం OTS (one time settlement) క్రింద రూ.10,000/-లు, రూ.15,000/-లు కార్పోరేషన్ ప్రాంతంలో రూ.25,000/-లు కట్టమని G.O.లు తీసుకొచ్చి ప్రజలను ఇబ్బంది పెట్టుచున్నారు. డబ్బులు కట్టకపోతే పెన్షన్, రేషన్ కార్డులు రద్దు చేస్తామని వాలంటీర్లు బెదిరించుచున్నారు. కావున, ప్రజలు ఆందోళన చెందుచున్నారు. కావున, ఈ G.O. లను రద్దు చేయవలసినదిగా కౌన్సిల్ తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ చన్నగిరి రామమోహన రావు, 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

44/675- 32వ డివిజన్ లో శాంతినగర్ 2వ లైనులో కొంత భాగము ఖాశిం గారి వీధిగా పిలవబడుచున్నది. శ్రీ షేక్ ఖాశిం గారు కరోనా కారణంగా ది.05-10-2020 నాడు పరమపదించినారు. ఈ సందులో నివసించు వారికి "ఖాశిం గారి వీధి" గా నామకరణం చేయుటకు ఏ విధమైన అభ్యంతరం లేదని తెలుపుతూ ప్రతి ఒక్క కుటుంబం వారు సంతకాలు మరియు వారి ఫోన్ నెంబర్లతో సహా ఒక వినతి పత్రాన్ని నాకు అందచేసినారు. ఆ వినతి పత్రం original copy ని మీకు అందచేస్తున్నాను. ఖాశిం గారి వీధిగా నామకరణం చేయుటకు (శాంతినగర్ 2వ లైను కొంత భాగాన్ని) కౌన్సిల్ లో ఆమోదించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

45/676- అభయ హస్తం పథకం డ్వాక్రా మహిళలకు ఎంతగానో ఉపయోగపడే పథకం. ప్రస్తుత ప్రభుత్వం ఆ పథకం నీరు కార్చేందుకు మహిళల డిపాజిట్లు కలిగి ఉన్న L.I.C (మహిళలు దాచుకున్న సొమ్ము) ప్రస్తుత ప్రభుత్వం డ్రా చేసినది. L.I.C వారు ఆ పథకం అమలు చేయలేమని Notice ఇచ్చారు.

ప్రభుత్వం ఆ డిపాజిట్లను L.I.C లోనే ఉంచి మహిళలకు నిరంతరంగా ఈ పథకము కొనసాగించాలని ప్రతిపాదించుచున్నాను.

46/677- Bank colony 5 route లో ఉన్న పార్కు నందు రాత్రి సమయములో మామూలు స్థానికులను ఇబ్బంది పెడుతూ illegal activities జరుగుతున్నవి. స్థానికుల కోరిక మేరకు ఒక light ను పార్కులో ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

47/678- 8వ డివిజన్ లో అన్ని జంక్షన్ లతో పాటు 8వ డివిజన్ లో అన్ని వీధులకు పాత వాటి స్థానములో నూతనముగా ఏర్పాటు చేసిన Street Name Boards (వీధి పేర్లు సూచించు) ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

48/679- గతంలో Sanitation workers తక్కువగా ఉన్నందుకు డ్వాక్రా గ్రూప్ కి చెందినా 150 మంది వర్కర్స్ తీసుకొనుటకు నిర్ణయించినారు. వారిని తీసుకొనకపోగా పలు కాలనీ శానిటేషన్ వర్కర్స్ ని సైతము తొలగించినారు. అంతేకాక మరల 123 మంది శానిటరీ వర్కర్స్ ని తీసుకుంటామని ఇంటర్వ్యూస్ నిర్వహించారు. ఇంతవరకు తీసుకోలేదు. తక్షణమే వారిని విధుల లోకి తీసుకోవాలని ప్రతిపాదించుచున్నాను.

49/680- నిర్మాణములు పూర్తి అయ్యి occupancy కి ready గా ఉన్న జక్కంపూడి ఇళ్ళను లబ్దిదారులకు కాలయాపన లేకుండా కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

50/681- శ్యామ్ నగర్ లో శేష సాయి కళ్యాణమండపం వెనుక వైపున ఉత్తరపు గేటుకి ఎదురుగా గల రోడ్డుకు సిమెంట్ రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. Dr.No.40-5/5-5 గల రోడ్డు.

51/682- గతంలో 35 సం. క్రితం ఇచ్చిన ఇళ్ళకు ఇప్పుడు O.T.S పేరుతో డబ్బులు వసూలు చేయడం బాధాకరం. తక్షణమే ప్రభుత్వం G.O ని రద్దు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

52/683- పటమట ప్రాంతంలోని వార్డులలో కొన్ని ప్రైవేటు సంస్థలు వారు ఇష్టం వచ్చినట్లుగా సిమెంట్ రోడ్లను సైతం త్రవ్వి వారి ఇష్టం వచ్చినట్లుగా రోడ్లను పాడుచేస్తున్నారు. వారు కేబుల్ వేసిన తర్వాత కూడా రోడ్లను బాగు చేయుటం లేదు. కనీసం గుంతలు కూడా పూడ్చకపోవటంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. చాలా చోట్ల మంచినీటి పైపు లైన్లను సైతం పాడు చెయ్యటం జరుగుచున్నది. కావున ఆ సంస్థల వారు పనులు చేసేటపుడు VMC అధికారుల పర్యవేక్షణలో చేసి మరల రోడ్లను బాగు చేయించవలసినదిగా అధికారులను కోరుచున్నాను.

53/684- ప్రతిరోజు నగరంలో వస్తున్న తడిచెత్త, పొడిచెత్తను వేరు చేసి వర్మీ కంపోస్టును తయారు చేసే విధంగా వీలయిన ప్రతి డివిజన్ లోను వరమీ కంపోస్టు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రజలకు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ లకు ఈ వర్మీ కంపోస్టుల మీద అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరుచున్నాను.

54/685- పటమట చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో పనులు పూర్తయి రాష్ట్ర మంత్రివర్యులతో ప్రారంభోత్సవాలు జరిగాయి. కానీ అక్కడ ప్రజలు Shuttle ఆడుకోవడానికి వీలు లేకుండా తాళాలు వేసి కొంతమందికే అవకాశం కల్పిస్తున్నారు. పనులు పూర్తి అయినవి కాబట్టి దానిలో ఆడేందుకు విధి విధానాల రూప కల్పనా చేసినట్లైతే VMC కి కూడా ఆదాయం వస్తుంది. కాబట్టి, ఆ స్టేడియం ను వాడుకలోకి తీసుకు రావలసినదిగా కోరుచున్నాను.

55/686- నగరంలో చెత్తపన్ను వసూలు చేసేటపుడు కొన్నిచోట్ల జరుగుతున్న బలవంతపు వసూళ్ళను ఆపివేయాలని కోరుతూ తీర్మానం చేయవలెను.

**<u>శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

56/687- వెల్లంకి రామమోహన్ రావు గారి వీధికి సైడ్ డ్రైన్స్ వెంటనే నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. స్థానికులు స్పందన కార్యక్రమంలో కూడా అర్జీ పెట్టుకున్నారు. ఈ సైడ్ డ్రైన్స్ పనులు జాప్యము చేయుటకు కారణము ఏమిటో తెలియటం లేదు. కాంట్రాక్టర్ ని పిలచి వెంటనే మొదలు పెట్టే విధముగా చేయాలని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

57/688- విజయవాడ నగరపాలక సంస్థ లోని వ్యాపార సంస్థల నుండి తడి-పొడి చెత్త సేకరించినందుకు చెత్త సేవా పన్ను వసూలు చేయుచున్నారు.

కానీ, నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానం ప్రకారం గృహ వినియోగదారుల నుండి మాత్రమే చెత్త సేవా పన్ను వసూలుకు తీర్మానం ఆమోదించబడి ఉన్నది. వ్యాపార సంస్థల నుండి చెత్త సేవా పన్ను వసూలు ప్రతిపాదిత రేట్లు అంశమును కౌన్సిల్ తీర్మానం ఆమోదించబడలేదు. కానీ, వ్యాపార సంస్థల నుండి చెత్త సేవా పన్నులు బలవంతంగా వసూలు చేయుచున్నారు. కావున వ్యాపార సంస్థల నుండి చెత్త సేవా పన్ను వసూలును ఉపసంహరించి తగిన ఆదేశాలు ఇవ్వవలసినదిగా కౌన్సిల్ ను కోరుతూ ప్రతిపాదించడమైనది.

58/689- విజయవాడ నగరపాలక సంస్థ విస్తీర్ణం పెరుగుచున్నది. నగరపాలక సంస్థలోని పర్మినెంట్ ఉద్యోగులు రిటైర్ అవ్వడం వలన ప్రస్తుతం నగరపాలక సంస్థలో పని చేయుచున్న సిబ్బందిపై అదనపు పనిభారం పడుచున్నది. నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానం ద్వారా అదనపు సిబ్బందిని నియమించుటకు ఆమోదం పొంది ఉన్నందున అదనపు శానిటేషన్ సిబ్బందిని నియమించుటకు తగు చర్యలు చేపట్టలవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

59/690- విజయవాడ నగరపాలక సంస్థ వాటర్ సప్లయ్ భూగర్భ డ్రైనేజీ పథకం అమలు నందు మరియు పార్కు విభాగం నందు పనిచేయుచున్న ఆప్కాస్ విధాన కార్మికుల వేతనం శానిటేషన్ కార్మికులకు ఇస్తున్నట్లు నెలకు రూ.6,000/-లు హెల్త్ అలవెన్సు ఇవ్వడం లేదు. కావున, నగరపాలక సంస్థ లోని వాటర్ సప్లై, డ్రైనేజీ, పార్కు విభాగాలలో పని చేయు కార్మికులకు కూడా నెలకు రూ.6,000/-లు హెల్త్ అలవెన్సు కూడా చెల్లించబడునట్లు వేతనాలు సవరించుటకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

60/691- విజయవాడ నగరపాలక సంస్థ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేయబడిన సచివాలయము లందు ఖాళీగా ఉన్న సచివాలయ వాలంటీరు, సచివాలయ వివిధ కార్యదర్శుల పోస్టులను భర్తీ చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

61/692- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి విజయవాడ నగరపాలక సంస్థకు కేటాయించబడుచున్న 14 మరియు 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విజయవాడ నగరపాలక సంస్థ కమీషనరు గారి అకౌంట్ నకు జమ అగునట్లు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి), 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

62/693- 52వ డివిజన్ లోని కొండ ప్రాంతం మొత్తం పై నుండి వచ్చే కాల్వ లోని నీరు, చెత్త క్రింద ఉన్న వారి ఇళ్ళల్లోకి పోకుండా అక్కడక్కడ ఐరన్ గ్రిల్స్ ను ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను. దీనివలన పై నుండి వచ్చే చెత్త ఈ గ్రిల్స్ దగ్గర నిలిచిపోయి వాటర్ ప్రవహించుటకు ఇబ్బంది లేకుండా వుంటుంది. కాబట్టి డివిజన్ లో మొత్తం కాలువలలో డ్రిల్స్ పెట్టవలసినదిగా కోరుతూ అలాగే విజయవాడలో మరికొన్ని కొండప్రాంతాలు ఉన్నాయి. అక్కడ కూడా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

63/694- విజయవాడ నగరంలో గతంలో పబ్లిక్ టాయిలెట్స్ ను పలు ప్రాంతములలో ఏర్పాటు చేసియున్నారు. వాటిని కార్పోరేషన్ వారు సరిగా పట్టించుకోకపోవడం వల్ల కొన్ని ప్రాంతాలలో వాటర్ సరిగా రాక మరికొన్ని చోట్ల శుభ్రత లేక విపరీతమైన దుర్వాసనతో ఉంటున్నాయి. కావున, ప్రజలకు ఉపయోగపడే విధంగా మరల వాటిని శుభ్రపరచి మరమ్మత్తులు చేసి వాటర్ ఫెసిలిటీని కల్పించి మరియు ఉన్న చోట కాకుండా మరికొన్ని ప్రదేశాలలో మరికొన్ని పబ్లిక్ టాయిలెట్స్ ను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>కుమారి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

64/695- 45వ డివిజన్ లో నేను డివిజన్ పర్యటన చేయుచున్నప్పుడు నేను గమనించిన సితార ఏరియాలో రాము క్వారీ దగ్గర పిల్లల జైలు ఉన్న వీధిని “పిల్లల జైలు వీధి” గా పిలుస్తున్నారు. ఇంతకుముందు ఆ వీధిలో ఇళ్ళు లేనందువలన, సరియైన పేరు పెట్టనందున ఆ వీధికి స్థానిక ప్రజలు “జులూరి వారి వీధి” గా నామకరణం చేయవలసినదిగా కోరినారు.

కావున పై తెలిపిన వీధికి “జులూరి వారి వీధి” గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ జాస్తి సాంబశివ రావు, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

65/696- CTO కాలనీ 4వ డివిజన్ నందు గల పార్కుకి ఇప్పటివరకు ఎటువంటి పేరు పెట్టి యుండలేదు. సదరు కాలనీ కమిటీ కోరిక మేరకు పార్కు అభివృద్ధి నిమిత్తము కాలనీ కమిటీ వారికి రూ.30,000/-లు, మరియు నగరపాలక సంస్థ వారికి రూ.30,000/-లు D.D. అభివృద్ధి నిమిత్తము, శ్రీ తంగెళ్ళమూడి భాస్కరరావు గారి పేరు పెట్టు నిమిత్తము వారి కుమారుడు అడ్వకేట్ శ్రీ తంగెళ్ళమూడి రవీంద్ర ప్రతాప్ కుమార్ గారు చెల్లించియున్నారు. మరియు నగరపాలక సంస్థ స్కూల్స్ యందు షుమారు రూ.70,000/-లు పుస్తకములు అందజేయుట జరిగినది. ఆనాటి శాసన

సభ్యులు శ్రీ యలమంచిలి రవి గారు శ్రీ తంగెళ్ళమూడి భాస్కరరావు గారి పేరు పెట్టుటకు సిఫార్సు చేసియున్నారు. కాలనీ కమిటీ వారు కూడా వారి జనరల్ బాడీ మీటింగ్ యందు పేరు పెట్టుటకు తీర్మానం చేసియున్నారు.

కావున సదరు పార్కుకు శ్రీ తంగెళ్ళమూడి భాస్కరరావు గారి పేరు పెట్టవలసినదిగా అందుకు కావలసిన తీర్మానము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

66/697- ఆస్థి విలువ ఆధారిత పన్ను వసూలు చేయుటకు నగరపాలక సంస్థ నోటీసులు జారీ చేయుచున్నది. ఈ విధానమును ప్రజలు తీవ్రముగా వ్యతిరేకించుచున్నారు. అదియును గాక, ఈ కేసుపై రేట్ పేయర్స్ అసోసియేషన్ వారు, ఆంధ్రప్రదేశ్ పట్టణ పౌర సమైక్య, ఆంధ్రప్రదేశ్ పౌర సంఘాల ఐక్య వేదిక (కేసు నెం.21686/21) ద్వారా రిట్ పిటిషన్ దాఖలు చేయబడినది. కావున, కోర్టు నిర్ణయం వెలువడు వరకు పాత పద్ధతిలోనే ఆస్థిపన్ను వసూలు చేయుచూ నూతన ఆస్థిపన్ను విధానం 198 G.O. అమలు పరచవద్దని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అవుతు శ్రీశైలజ, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదనలు:**

67/698- 58వ డివిజన్ లోని ఎక్సెల్ ప్లాంటు నందు ట్రాన్స్ఫర్ స్టేషన్ ఉండుట వలన దుర్గంధము వ్యాపించి ఎక్సెల్ ప్లాంటు రెండవ వైపు నివసించు వారికి మరియు చుట్టుప్రక్కల వారికి ఇబ్బందిగా ఉన్నందువలన ఎక్సెల్ ప్లాంటు గోడ ప్రక్కన త్వరితగతిన పెరిగే మొక్కలు 4 వరుసలుగా పెంచి కాలుష్యాన్ని నియంత్రించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

68/699- 58వ డివిజన్ లోని USR మెయిన్ రోడ్డు చివరి నుండి భారతమాత కాలనీ చివరి వరకు కచ్చా రోడ్డు ఉన్నది. దాని మధ్యలో కొంత భాగము ప్రైవేట్ సైట్ ఉన్నది. కావున దానిని సేకరించి రోడ్డు ఏర్పాటు చేయించినచో షుమారు 10,000 ల మందికి ఉపయోగం ఉంటుంది. కావున, త్వరితగతిన రోడ్డు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

69/700- 58వ డివిజన్ లోని పలు ప్రదేశములలో కల్వర్టు మధ్యలో వేసిన బిళ్ళలు కృంగిపోయి ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడుచున్నారు. కావున, వెనువెంటనే కృంగిన బిళ్ళల స్థానములో ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

70/701- విజయవాడ నగరంలో వివిధ ప్రాంతాల నుండి గృహవాసులను తరలించి పునరావాసం కల్పించబడిన నివాస గృహ లబ్దిదారులందరికీ వారి నివాస గృహాలపై జగనన్న సంపూర్ణ గృహ హక్కు పధకం ద్వారా సంపూర్ణ హక్కులు కల్పించుటకు నగర పరిధిలో OTS పధకం అమలు జరిపి సచివాలయాల ద్వారా రూ.10/- లకే గృహాలు రిజిస్ట్రేషన్ చేసి లబ్దిదారులకి ఆ నివాసంపై సంపూర్ణ హక్కులు కల్పించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

71/702- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ప్రాధమిక మరియు ఉన్నత పాఠశాలలందు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండుట వలన విద్యా బోధనకు తీవ్ర ఆటంకం ఏర్పడుచున్నది. విద్యా వాలంటీర్లను

నియమించుటకు కౌన్సిల్ తీర్మానం ఆమోదించినప్పటికీ విద్యా వాలంటీర్ల నియామకం జరుపబడలేదు.

కావున కౌన్సిల్ ఆమోదించిన తీర్మానము ననుసరించి విద్యా వాలంటీర్లు 220 మందిని వెంటనే నియమించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

72/703- 8వ డివిజన్ లో ప్రధానమైన రోడ్స్ మరియు కాలనీలలో రోడ్లు గుంటలు పడి ప్రజలకు ఇబ్బందిగా ఉంటున్నది. మరియు వాహన చోదకులకు ఇబ్బందిగా ఉంటున్నది. వెంటనే patch work చేయమని అడుగుతున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

73/704- 8వ డివిజన్ లో మ్యానుహోల్స్ మూతలు చాలావరకు సరిగా లేవు. దాదాపు Pinnamaneni Poly clinic Road, Siddhartha Road, ఇంకా డివిజన్ లో చాలా ప్రదేశములలో సరిగ్గా లేవు. దీనివలన ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. కేవలము రెండు మూడు చోట్ల మాత్రమే మార్చారు. మిగతావి కూడా మార్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

74/705- సిద్ధార్థ కాలేజీ దగ్గర Modern Super Market ఎదురుగా A.P. Transco వారు డివైడర్ కట్ చేసి వర్క్ చేశారు. ఆ డివైడర్ యధాతధంగా కట్టించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

75/706- ఎంతో ప్రఖ్యాతి గాంచిన బెంజి సర్కిల్ నందు స్వర్గీయ శ్రీ కాకాని వెంకటరత్నం గారి విగ్రహం ఉండేది. విశాఖపట్నం లోని ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణ సమయంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కొరకు పోరాడిన ఉక్కు కాకాని ఫ్లై-ఓవర్ నిర్మాణ సమయములో వారి విగ్రహం తొలిగించడం జరిగినది. ఫ్లై-ఓవర్ నిర్మాణము పూర్తి అయినందున వారి విగ్రహము అదే ప్రాంతములో పునఃప్రతిష్టించవలసినదిగా నగరపాలక సంస్థ ద్వారా National Highway వారిని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ వెంకట సత్యనారాయణ, 18వ వార్డు మెంబరు మరియు YSRCP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

76/707- విజయవాడ నగరపాలక సంస్థకు 2 పర్యాయములు కార్పోరేటర్ గా మరియు విజయవాడ పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులుగా నగర ప్రజలకు సేవలందించిన "కీ.శే. శ్రీ షేక్ నాజర్ వలి" గారి విగ్రహమును వైట్ హౌస్ సెంటర్, రాణీగారితోట ప్రాంతములో నెలకొల్పుటకు కార్పోరేషన్ వారు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

77/708- 18వ డివిజన్ నందు వారధి వద్ద నుండి రాధాకృష్ణ రోడ్డు వరకు ఉన్నటువంటి రోడ్డులో సైడ్ డ్రైన్ పూర్తిగా శిధిలావస్థలో ఉన్నది.

కావున, వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చింతల సాంబశివ రావు, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

78/709- 1) లంబాడీపేట నందు గల పుట్ట రోడ్డు నుండి వాటర్ ట్యాంక్ వరకు CC రోడ్డు నిర్మాణం,

2) అంబేద్కర్ నగర్ లోని కమిటీ హాల్ కు కాంపౌండ్ వాల్ నిర్మాణం,

3) చిన్న వంతెన వద్ద కాపు కమిటీ హాల్ నిర్మాణం,

4) దర్శిపేట లోని మున్సిపల్ ఆఫీసు నుండి అంగన్వాడీ స్కూల్ వరకు కొత్త వాటర్ లైన్ కొరకు తవ్విన రోడ్డుకు ప్యాచ్ వర్కు,

5) 8,10,11 డివిజన్ నుండి వచ్చే out fall drain water దర్శిపేట మీదుగా అంబేద్కర్ నగర్ నుండి నల్లూరు సత్యనారాయణ నగర్ ఇళ్ళ మధ్య నుండి ప్రవహించుట మూలాన ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. కావున, ఈ డ్రైన్ ని దర్శిపేట మున్సిపల్ ఆఫీస్ వద్ద ఉన్న drain culvert మీదుగా తరలించుటకు,

6) 14వ డివిజన్ నందలి 5 చిన్న రోడ్లలో (500 m – 600 m) డ్రైనేజీ ప్రతినిత్యం పొంగి పొర్లుతున్నది. ప్రజలందరూ ఇబ్బంది పడుచున్నారు. కావున, కొత్త అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

అందరు వార్డు మెంబర్లకు,
కో-ఆప్టెడ్ మెంబర్లకు,
మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,
గౌరవ మేయరు గారికి,
డిప్యూటీ మేయరు గార్లకు.

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనరు, ఐలా, జవహార్ ఆటోనగర్ గేటు వద్ద, పటమట, విజయవాడ వారికి.
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**Council Supplementary Agenda – U/s.88(J) for the Council Meeting Dt.18-12-2021**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

***

**శ్రీ బుల్లా విజయకుమార్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

79/710- నా డివిజన్ పేద ప్రజలు ఎక్కువగా జీవించుచున్న ప్రాంతము. మంచినీటి కోసం చాలా ఇబ్బంది పడుతున్నారు.

వీధి పంపులు అనేక వీధులలో లేవు. కావున అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకొని మంచినీటి కుళాయిలను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

80/711- డోర్ నెం.3-1-245 గల ఇంటిని అంబేద్కర్ రోడ్డు విస్తరణలో భాగంగా 2008-2009 సం.లో షేక్ నసీర్ మియా అను పేదరాలి ఇంటిని తొలగించినారు.

సదరు రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించిన ఇంటికి ప్రత్యామ్నాయముగా Rc.G1-159989/09 ద్వారా ప్లాటును కేటాయించినట్లు ప్రొసీడింగ్స్ ఇచ్చి ఉన్నారు.

ది.17-07-2009న వార్తా న్యూస్ పేపర్ లో అర్హులైన లబ్దిదారులకు JnNURM పథకము క్రింద ఇళ్ళు కేటాయించినట్లు ప్రకటించినారు. సదరు ప్రకటనలో నెం.82 లో పేరు ఉన్నది.

కానీ, అధికారులు షేక్ నసీర్ మియా గారికి ఇప్పటివరకు ఇల్లు కేటాయించలేదు. కావున, వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

81/712- పేశపోగు వారి వీధి, గోనుగుంట్ల వారి వీధి, పాటిబండ్ల వారి వీధి, చేబ్రోలు వారి వీధి, వందనం వారి వీధి మొదలగు వీధులలో నివసించే ప్రజలు పాలనాపరంగా 172వ సచివాలయములో కలరు. కానీ, వీరి యొక్క ప్రాంతీయ అవసరాల నిమిత్తము 166వ సచివాలయ ప్రాంతమునకు మార్పులు చేసినచో అడ్మినిస్ట్రేషన్ పరంగా ప్రజలు ఆనందంగా ఉండగలరు.

స్థానికంగా కార్పోరేటర్ల సంప్రదింపులు ప్రజల అవసరాలను దృష్టి నందు ఉంచుకొని సచివాలయం 166 నకు సదరు వీధులలో వారిని అనుసంధానం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి ఉమ్మడి రమాదేవి, 61వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

82/713- గాళ్ళ వెంకయ్య కాలనీ మురికినీరు మరియు పాయకాపురంలో గల చెరువునకు వర్షాకాలంలో వచ్చే నీరు వలన సదరు ప్రాంతము అంతయూ దుర్గంధముగా మరియు దోమలు పెరగడానికి కారణం అవుతున్నది.

కావున, సదరు ప్రాంతములో మురికినీరు పోవుటకు కాలువను నిర్మించుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

83/714- ప్రగతి నగర్ లో 2వ రోడ్డు, 4వ రోడ్డు, 5వ రోడ్లు ప్రాంతములు బాగా అభివృద్ధి చెందినవి.

సదరు వీధులలో డ్రైన్స్, రోడ్లను వెంటనే నిర్మించుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

84/715- ఎలక్ట్రిసిటీ కాలనీలో మెయిన్ రోడ్డును అభివృద్ధి పరచి సైడ్ డ్రైన్స్ ను నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

85/716- 'H' బ్లాకు దగ్గర బాలాజీ టవర్స్ వెనుక భాగమున డ్రైనేజీ మరియు రోడ్లను నిర్మించవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

86/717- గాళ్ళ వెంకయ్య నగర్ 1st road లో వెంటనే రోడ్డు నిర్మాణము పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

87/718- శాంతినగర్ లో మసీదు పార్కు, తుపాకుల రామకృష్ణ పార్కులలో ఎటువంటి అభివృద్ధి లేకపోవుట వలన ప్రజలు ఉపయోగించలేక పోవుచున్నారు.

సదరు పార్కుల అభివృద్ధికి వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

88/719- అయితా రాములు స్కూలు శిధిల స్థితికి వచ్చినది. ఎటువంటి అభివృద్ధి పనులు జరుగకపోవుట వలన ఎప్పుడు ఎటువంటి అపాయం జరుగుతుందో అని విద్యార్థులు భయపడుచున్నారు.

కావున, వెంటనే అధికారులు సదరు స్కూలు ప్రాంతమును పరిశీలించి అభివృద్ధి పరచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

89/720- శాంతినగర్ లో గల రవీంద్ర థియేటర్ ఆపోజిట్ రోడ్డులో 1st కుడివైపు రోడ్డు అధ్వాన్నముగా ఉండుట వలన ప్రజలు నడవలేకపోవుచున్నారు.

వెంటనే సదరు ప్రాంతమును పరిశీలించి కొత్త రోడ్డు నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి అవుతు శ్రీశైలజ, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదనలు:</u>**

90/721- శానిటేషన్ సెక్రటరీస్ కు ఆదివారం పండుగ దినములలో శలవులుగా కాకుండా రొటేషన్ పద్ధతిలో శలవు మంజూరు చేసినచో వార్డులో శానిటేషన్ పనితీరు మెరుగుపడుతుందని

భావిస్తున్నాము. శానిటేషన్ సెక్రటరీస్ ను నియమించిన ఉద్దేశ్యము ఫీల్డులో వారు వర్కర్స్ యొక్క మస్తరు సేకరించుట. ఒకేరోజు అందరికీ శలవు ప్రకటించుట వలన ఇబ్బందిగా ఉన్నందున తగు నిర్ణయము తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

91/722- JnNURM Phase-II లో షుమారు 5,000 ఇళ్ళు నిర్మించినారు. దానికిగాను రూ.100 కోట్లకు ప్రతినెలా జనరల్ బడ్జెట్ నుండి ఇంట్రెస్ట్ పే చేయుచున్నారు. గవర్నమెంటు ఉత్తర్వుల ప్రకారం లబ్దిదారుల నుంచి కంట్రిబ్యూషన్ సేకరించి మిగిలిన కాంట్రాక్టరు పేమెంట్ చేయించవలసినదిగా తెలియజేసినారు. ఇట్టి పరిస్థితులలో వెనువెంటనే అధికారులు స్పందించి లబ్దిదారుల ఎంపిక చేసి కార్పోరేషన్ కు ఋణ భారం తగ్గించవలసినదిగా తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

92/723- గతంలో జక్కంపూడి కాలనీని నిర్మించి ఇప్పటివరకు కూడా వాటి యొక్క రిపేర్లు మరియు మెయింటెనెన్సు, శానిటేషన్ కూడా మన VMC వర్కర్లచే చేయిస్తున్నాము. కానీ, పంచాయితీ పరిధిలో ఉన్నదని మనము పన్నులు కూడా వేయుట లేదు. కావున, త్వరితగతిన తగు నిర్ణయము తీసుకోవలసినదిగాను పంచాయితీకి హ్యాండ్ ఓవర్ చేయడం గానీ లేదా VMC వారిచే పన్నులు వేయించే విధముగాను అధికారులు నిర్ణయము తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ N.D.S.సత్యనారాయణ మూర్తి (శర్వాణీ మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

93/724- ఆంధ్రరత్న పార్కు నందు ఆట వస్తువులు మరియు పార్కు నందు మొక్కలు పాడైపోయినవి. వాచ్ మేన్ కూడా లేనందున పార్కు నందు వస్తువులు దొంగిలించబడుచున్నవి. కావున, పార్కును ఆధునీకరించవలసినదిగా కోరుచున్నాను. మరియు వాచ్ మేన్ ను నియమించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ జాస్తి సాంబశివరావు, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

94/725- ఇప్పటివరకు L.R.S., B.R.S., స్కీమ్ క్రింద వచ్చినటువంటి ఆదాయాన్ని నగరపాలక సంస్థకు జమ చేయవలసినదిగా కోరుచూ రాష్ట్ర ప్రభుత్వానికి తీర్మానము చేసి పంపవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

95/726- విజయవాడ నగరంలో L.R.S. స్కీమ్ క్రింద అనేక అప్లికేషన్స్ నగరపాలక సంస్థ యందు పెండింగ్ ఉన్నట్లుగా తెలియవచ్చింది. అటువంటి అప్లికేషన్స్ అన్ని త్వరితగతిన క్లియర్ చేసి నగరపాలక సంస్థకు ఆదాయం తీసుకురావలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

96/727- 60వ డివిజన్ వాంబే కాలనీ డంపింగ్ యార్డు నందు నూతనముగా నిర్మించిన అపార్ట్మెంట్స్ నందు షుమారుగా కృష్ణలంక ప్రాంతము నుండి 500 కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్ళు మంజూరు చేసింది. 500 కుటుంబాలకు వాలంటీర్లు లేక ప్రభుత్వ పధకాలు ఆ కుటుంబాలకు అందటం లేదు. కనుక, ఆ కుటుంబాలకు నూతనముగా వాలంటీర్లను నియమించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

97/728- 60వ డివిజన్ వాంబే కాలనీ స్మశాన వాటికలో (హిందూ) మృత దేహాలను దహనము చేయు షెడ్డు పైన రేకులు లేనందున వర్షం వస్తే దహన సంస్కారాలకు ఇబ్బందిగా ఉంటున్నది. కావున, నూతన షెడ్డు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

98/729- 60వ డివిజన్ వాంబే కాలనీ G Block రైల్వే ప్రహరీ గోడ ప్రక్కన ఉన్న ఖాళీ స్థలం (G బ్లాకు నుండి అన్నపూర్ణ బార్ వరకు) వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

99/730- 60వ డివిజన్ వాంబే కాలనీ యార్డు రోడ్డులో గల నూతనముగా నిర్మించిన చేపల మార్కెట్ మరియు ప్రక్కనే ఉన్న పూల మార్కెట్ నిర్మానుష్యముగా ఉండుటవలన గంజాయి బ్యాచి అక్కడ ఉండటం జరుగుతున్నది. కావున, ఆ భవనాలను చేపల మార్కెట్ కు టెండర్ పిలిచి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని ప్రతిపాదించుచున్నాను.

100/731- 60వ డివిజన్ వాంబే కాలనీ మెయిన్ రోడ్డు నూతనముగా లేదా మరమ్మత్తులు చేయాలని మొదటి కౌన్సిల్ లో ప్రతిపాదన పెట్టడం జరిగింది. ఇప్పటివరకు ఎటువంటి మరమ్మత్తులు చేయలేదు. కావున, ఇప్పుడైనా నూతనముగా రోడ్లు వేయవలసినదిగా లేదా మరమ్మత్తులు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. మరియు G బ్లాకు రోడ్డు పనులు సగంలో ఆపివేశారు. కావున, త్వరగా పూర్తి చేయాలని ప్రతిపాదించుచున్నాను.

**కుమారి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

101/732- విజయవాడ నగర మాజీ శాసన సభ్యులు బడుగు బలహీన వర్గాల కోసం విశేష కృషి చేసిన దివంగత నాయకులు అమరజీవి శ్రీ వంగవీటి మోహన రంగా గారి పేరును విద్యాధరపురం, సొరంగం డౌన్ లోని సెంటర్ ప్రస్తుతము సితార సెంటరుగా పిలువబడుచున్నది. స్థానిక ప్రజల నుండి అనేక విజ్ఞప్తులు వస్తున్నాయి. అత్యధిక ప్రజల అభిప్రాయం మేరకు ఈ జంక్షన్ పేరును “వంగవీటి మోహన రంగా జంక్షన్” గా పేరు పెట్టుటకు ప్రతిపాదించుచున్నాను.

102/733- విజయవాడ నగర మాజీ శాసన సభ్యులు, బడుగు బలహీన వర్గాల కోసం విశేష కృషి చేసిన దివంగత నాయకులు అమరజీవి శ్రీ వంగవీటి మోహన రంగా గారి విగ్రహమును విద్యాధరపురం, సొరంగం డౌన్ జంక్షన్ లో రోడ్డు ప్రక్కగా అవుట్ ఫాల్ డ్రైన్ ని అనుకోని

ట్రాఫిక్ కు ఏ విధమైనటువంటి అంతరాయం లేకుండా మాజీ శాసన సభ్యులు కీ.శే. వంగవీటి మోహన రంగా గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుసేందుకు స్థానిక ప్రజలు, వంగవీటి మోహన రంగా స్మారక సంఘం వారు విజ్ఞప్తులు చేస్తున్నారు. కావున ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం లేని విధంగా ఉన్నటువంటి విద్యాధరపురం, సొరంగం డౌన్ లోని సెంటర్ ప్రస్తుతం సితార సెంటర్ గా పిలువబడుతున్న ఏరియాలో కీ.శే. వంగవీటి మోహన రంగా గారి విగ్రహమును మా సొంత ఖర్చుతో ఏర్పాటు చేసుకుసేందుకు అనుమతిని ఇప్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మైలవరపు రత్నకుమారి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

103/734- విజయవాడ నగర మాజీ శాసన సభ్యులు, బడుగు బలహీన వర్గాల కోసం విశేష కృషి చేసిన దివంగత నాయకులు అమరజీవి శ్రీ వంగవీటి మోహన రంగా గారి విగ్రహమును విద్యాధరపురం, సొరంగం డౌన్ జంక్షన్ లో రోడ్డు ప్రక్కగా అవుట్ ఫాల్ డ్రైన్ ని అనుకొని ట్రాఫిక్ కు ఏ విధమైనటువంటి అంతరాయం లేకుండా మాజీ శాసన సభ్యులు కీ.శే. శ్రీ వంగవీటి మోహన రంగా గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుసేందుకు స్థానిక ప్రజలు వంగవీటి రంగా స్మారక సంఘం వారు విజ్ఞప్తులు చేస్తున్నారు. కావున ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం లేని విధంగా ఉన్నటువంటి విద్యాధరపురం, సొరంగం డౌన్ లోని సెంటర్ ప్రస్తుతం సితార సెంటర్ గా పిలువబడుతున్న ఏరియాలో కీ.శే. శ్రీ వంగవీటి మోహన రంగా గారి విగ్రహమును మా సొంత ఖర్చుతో ఏర్పాటు చేసుకుసేందుకు అనుమతిని ఇప్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బలసాని మణిమ్మ, 35వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

104/735- 35వ డివిజన్ లో పీటర్ స్ట్రీట్, నాడారి వారి వీధి, డేవిడ్ వీధి, మంచాల వారి వీధి, లక్ష్మణరావు వీధి మరియు RCM స్కూల్ నుంచి RCM చర్చి వరకు గల వీధులలో వెంటనే స్పీడ్ బ్రేకర్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

105/736- 35వ డివిజన్ లో ఉన్నటువంటి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం ఎదుట ఉన్నటువంటి వంతెన బాగా పురాతనమై వున్నది. ఇట్టి పరిస్థితిలో ఉన్న వంతెనపై త్రిచక్ర మరియు చతు చతుశ్చక్ర వాహనముల రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉన్నది. కావున ఈ వంతెనను నూతనముగా నిర్మాణము చేయించి ప్రజల విన్నపము మేరకు వారి ప్రయాణ రాకపోకలకు వెసులుబాటు కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

106/737- 35వ డివిజన్ లో C.K. రెడ్డి వెంబడి గల కాలవగట్టు ప్రాంతము చాలా అస్తవ్యస్తముగా ఉండటం వలన దోమలు మరియు మురుగు నీరు వలన డివిజన్ లో ప్రజలకు చాలా ఇబ్బందిగా వున్నది. కావున ప్రజల విన్నపము మేరకు ఆ ప్రాంతములో ఒక వాకింగ్ ట్రాక్ మరియు పిల్లలు ఆడుకుసేందుకు అందమైన పార్కు నిర్మించి డివిజన్ లో గల రజకులకు ఒక వైపు దోభీఖానా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

107/738- పెజ్జోనీపేట లోని ఖాసిం వీధి, వంగర సుందరరావు వీధి, పిల్లెల్లి వజ్రమ్మ వీధి, నాడారు వీధిలోని మసీదు వద్ద నుండి మంగళ బజారు వరకు ఉన్న U.G.D లైన్లు గడిచిన 6 నెలల నుండి తరచుగా బ్లాకు అగుచున్నది. కావున ప్రస్తుతము ఉన్న U.G.D లైన్లు ప్రక్కన క్రొత్తగా U.G.D లైన్లు వేసి శాశ్వతముగా అక్కడ ఉన్న సమస్యను పరిష్కరించవలసినదిగాను మరియు ముఖ్యముగా వంగర సుందరరావు వీధి, పిల్లెల్లి వజ్రమ్మ వీధిలో U.G.D రైడర్ లైనును వెంటనే వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

108/739- 64వ డివిజన్ వైశాల్యం రీత్యా చాలా పెద్దది. బర్మా కాలనీ మొదలుకొని కుందా వారి కండ్రిక వరకు గల పెద్ద డివిజన్. ఇది నగర శివారు డివిజన్. ఈ డివిజన్ పరిధిలో ఇన్నర్ రింగ్ రోడ్, నూజివీడు రోడ్, ప్రజాశక్తినగర్, బర్మా కాలనీ, రాధానగర్, NSC బోస్ నగర్, ముస్లిమ్ కాలనీ, కుందా వారి కండ్రిక (గ్రామము), 42 గజాల ఇళ్ళతో అధిక జనాభా ఉన్న ప్రాంతం. నూజివీడు మరియు ఇన్నర్ రింగ్ రోడ్లలో నగరంలోని చెత్తా చెదారములు రాత్రి వేళలలో పాతపాడు వెళ్ళు రోడ్డు సహా డంపింగ్ చేయుచున్నారు. పాతపాడులో నూతనముగా నిర్మించుచున్న బ్రిడ్జి నుండి L&T డ్రైన్ ప్రధాన మురుగు నీటి కాలువ 2 కిలో మీటర్లు ఉన్నది. ఇన్నర్ రింగ్ రోడ్ నుండి 33 తూముల వరకు షుమారు 4 కిలో మీటర్ల వరకు కాలువ ఉన్నది. కావున, జర్నలిస్ట్ కాలనీ, AS రామారావు కాలనీ, విఘ్నేశ్ టవర్స్ అపార్మెంట్స్ ఏరియా కొత్తగా ఏర్పడినవి. పైన తెలిపిన ఏరియాలు మొత్తము పారిశుద్ధ్య పనులు చేయుటకు వర్కర్లు సరిపోనందున డివిజన్ కు అదనముగా 10 మంది వర్కర్లను కేటాయించవలసినదిగా డివిజన్ కార్పోరేటర్ మరియు స్టాండింగ్ కమిటీ మెంబరు అయిన నేను ప్రతిపాదన చేయుచున్నాను.

109/740- నేను ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి 64వ డివిజన్ లో 8,500 రేషన్ కార్డులు కలిగి 13,600 ఓటర్లు మరియు తలసరి సంఖ్య 20,000 మంది జనాభా నివసించు మా 64వ డివిజన్ నుండి నిత్యం పచారి సరుకుల నిమిత్తము మరియు ఆధునీకరణ వస్తువల నిమిత్తము సిటీ మధ్యలోకి ఐదారువేల మంది జనాభా వచ్చుచున్నారు. కావున, ఈ పరిస్థితి నా దృష్టికి వచ్చినందున విజయవాడ నగరంలోకి ప్రతి చిన్న వస్తువుకి జనం ఛార్జీలు పెట్టుకొని రాకుండా ఉండేందుకు నూజివీడు రోడ్డు మరియు ఇన్నర్ రింగ్ రోడ్డులో గల కండ్రిక సర్కిల్ నందు ఖాళీగా ఉన్న త్రికోణపు స్థలము అని పిలువబడే VMC ఖాళీ స్థలానికి నలువైపులా రోడ్డు ఉన్నందున మునిసిపల్ కాంప్లెక్స్ షాపులను లీజు, గుడ్ విల్ అమౌంట్ లో నిర్మించటం వలన నగరపాలక సంస్థ వారికి ఆదాయం రావటంతో పాటు, ఇప్పటికే ట్రాఫిక్ తో నిండిపోతున్న విజయవాడ నగరానికి 64వ డివిజన్ ప్రజలు ఆటో ఛార్జీలు పెట్టుకొని ప్రతి చిన్న వస్తువుకీ సిటీ మధ్యలోకి రాకుండా ప్రజాప్రతినిధులుగా సమాజ సేవకులుగా విజయవాడ మహా నగరానికి కొంత ట్రాఫిక్ నియంత్రించిన వారమౌతామని డివిజన్ కార్పోరేటర్ గా, VMC స్టాండింగ్ కమిటీ సభ్యురాలిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ సయ్యద్ అలీమ్, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన:**

110/741- విజయవాడ తూర్పు నియోజకవర్గములో షాదీఖానా లేక ముస్లిం మైనారిటీలు చాలా ఇబ్బంది పడుచున్నారు.

గత ప్రభ్యుత్వంలో ఉన్న వారు ఇరిగేషన్ మరియు R&B డిపార్టుమెంటు వారు షాదిఖానా నిర్మాణమునకు లబ్బీపేట పిచ్చయ్య వీధి చివర ఉన్న స్థలమును పరిశీలించి ఆమోదం తెలిపినను, ఎటువంటి తగు చర్యలు తీసుకొనలేకపోవుట వలన షాదిఖానా నిర్మాణమునకు ఆటంకము కలిగినది.

ముస్లిం మైనారిటీల ప్రజల అకాంక్ష మేరకు వెంటనే తగు చర్యలు తీసుకొని షాదిఖానా నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**కుమారి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

111/742- డివిజన్ కార్పొరేటర్ అయిన నేను డివిజన్ పర్యటన చేయు సమయములో అధికముగా ప్రజల నుండి వచ్చిన సమస్యలలో ముఖ్యముగా ఏకలవ్య నగర్ లో 45వ డివిజన్ కు వచ్చే భాగములో విద్యుత్ స్తంభాలు లేని కారణముగా మరియు ఉన్న స్తంభాల వలన ప్రజలకు షార్ట్ సర్క్యూట్ అయ్యి స్థానిక ప్రజలు ప్రమాదాలకు గురి అవుతున్నారు.

కావున, పై సమస్య పరిష్కార నిమిత్తము వీలైనంత త్వరగా కొత్త కరంటు స్తంభాలను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**కుమారి కేశినేని శ్వేతా చౌదరి, 11వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

112/743- P&T కాలనీ-3 లో (H No.56-10-47) పి.కాళేశ్వర రావు గారి ఇంటి వద్ద నుండి (H No.56-10-11) వి.వెంకట రామిరెడ్డి వారి ఇంటివరకు CC రోడ్డు నిర్మాణము చేయవలసినదిగా కోరుతున్నాను.

113/744- భాగయ్య బజారు, అచ్చమ్మ బజారు, దానయ్య బజారు, యాదవుల బజార్లలో అమృత పధకంలో భాగంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపు లైన్లు వేసి సిమెంట్ రోడ్డు నిర్మాణం చేశారు. కానీ, వర్షపు నీరు వెళ్ళుటకు సైడ్ డ్రైన్స్ సరిగా లేవు. కావున, సైడ్ డ్రైన్స్ నిర్మాణం చేయాలని కోరుతున్నాను.

114/745- కరణం గారి బజారు నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవుట వలన మ్యాన్ హోల్స్ పొంగుతున్నాయి. కావున, పైపు లైన్లు సరిచేసి రోడ్డు నిర్మాణం చేయాలని కోరుతున్నాను.

115/746- యాదవుల బజారు ఉషోదయ స్కూలు దగ్గర మంచినీటి పైపు లైన్లు కోసం రోడ్డు త్రవ్వటం జరిగింది. కానీ, పైపు లైన్ల పని పూర్తి అయిన పిదప రోడ్డు నిర్మాణం జరగకపోవటం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కావున సదరు రోడ్డు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

116/747- 24వ డివిజన్ లోని పేద ప్రజలకు ఫంక్షన్ హాల్ లేనందున స్టేడియం కాంప్లెక్స్ రోడ్డులో మీ-సేవ పైన ఉన్న ఖాళీగా ఉన్న హాలును పేద ప్రజలకు ఇప్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

117/748- కస్తూరి భాయి పేటలోని బెల్లపు శోభనాద్రి వీధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు సైడ్ కాలువలు లేక ప్రజలు ఎన్నో సమస్యలకు గురి అవుతున్నారు. కావున, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు సైడ్ కాలువలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

118/749- కస్తూరి భాయి పేట లోని చలమల వారి వీధిలోని ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు. డ్రైనేజీ పొంగి వాటర్ వస్తున్నాయి. కావున, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు సైడ్ కాలువలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

119/750- డివిజన్ లో రెడ్ సర్కిల్ దగ్గర డివిజన్ ప్రజల కోరిక మేరకు డాక్టర్ BR అంబేద్కర్, డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్, డాక్టర్ YS రాజశేఖర రెడ్డి గార్ల విగ్రహాలు పెట్టుకొనుటకు అనుమతి ఇవ్వవలసినదిగా కోరుచున్నాను.

120/751- డివిజన్ లోని పుష్పా హోటల్ సెంటర్ దగ్గర పబ్బతి ప్రసాద రావు వీధిలో CC రోడ్స్ వేయవలసినదిగా కోరుచున్నాను. ఆ వీధి ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుచున్నారు. కావున, త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా కోరడమైనది.

121/752- 24వ డివిజన్ లో హరిత అంగడి షాపులు 2 ఉన్నవి. కనుక అవి SC వారికి కేటాయించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

122/753- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ లోని 64వ డివిజన్ నందు కొత్తగా ఏర్పడిన ప్రాంతము కుందా వారి కండ్రిక ఏరియా లోని R.S.No.71 నందు ఉన్నటువంటి ప్రాంతము (డోర్ నెం.77-145-15J) ఏరియాకు భీమిరెడ్డి వెంకటరెడ్డి నగర్ గా పేరు పెట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదన చేయుచున్నాను.

123/754- 30వ డివిజన్ కు సంబంధించి గత కౌన్సిల్ నందు కొన్ని ప్రాంతములు అనగా దేవినగర్ నందు బుడమేరు కట్ట ప్రాంతములో మరియు దేవి నగర్ 4వ లైను కొంతభాగము మరియు బుడమేరు ముంపు ప్రాంతములో కొంత భాగము తీసివేయుటకు కౌన్సిల్ తీర్మానము చేసియున్నారు. దానికి సంబంధించిన వారికి ఇళ్ళు కేటాయించుటకు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారికి చెల్లించవలసిన పైకము గతములో ఇళ్ళు కేటాయించిన మాదిరిగా రూ.60,000/-లు మాత్రమే చెల్లించే విధముగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి రెహనా నాహిద్, 19వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

124/755- 19వ డివిజన్ లో డోర్ నెం.40-17-100 గల ప్రాంతము నుండి గ్రీన్ ల్యాండ్ ఫంక్షన్ హాల్ వెనుక ప్రాంతము అంతయు ఎటువంటి పేరు లేకపోవుట వలన అచ్చట వున్న ప్రజలందరూ ఆ ఏరియా కు జాతీయ నాయకుల పేర్లు పెట్టవలసినదిగా కోరియున్నారు.

సదరు ప్రాంతము పేదల అభ్యున్నతికి, అణగారిన జనాభాకు చేయూతనిచ్చిన మరియు దళిత ప్రజానీకానికి బంధువులైన అమరజీవులు డాక్టర్ BR అంబేద్కర్, డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ గార్ల పేర్లను ABJ కాలనీ గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వల్లూరి NDS సత్యనారాయణ మూర్తి (శర్వాణి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

125/756- 33వ డివిజన్ లోని చల్లపల్లి వారి వీధికో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదురు గత ప్రభుత్వంలో L&T వారిచే కల్వర్ట్ ను నిర్మించటం జరిగింది. కానీ, L&T వారు ఆ కల్వర్టును అసంపూర్తిగా చేసి ఉన్నారు. దానివలన చాలామంది ఆ రోడ్డులో ప్రయాణించేటప్పుడు రాత్రిపూట సైడు కాలువలో పడే అవకాశం ఉంది. అక్కడే భాష్యం స్కూల్ ఉన్నందున పిల్లలు కూడా పడిపోయే ప్రమాదం ఉన్నది. ఆ కల్వర్ట్ పైన సిమెంట్ దిమ్మలతో మూతలు పెట్టించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

126/757- జమిందారు వీధిలోని కొండ మీద క్రాస్ రోడ్లను డ్రైనేజీ, సైడ్ డ్రైన్ మరియు రైలింగ్ సౌకర్యముతో నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

127/758- మాచవరం హై స్కూల్ రోడ్డు, వాటర్ ట్యాంక్ రోడ్లలో గల రోడ్లను సైడ్ డ్రైన్లను ప్యాచ్ వర్కు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

128/759- పాకలపాటి లలితమ్మ వీధిలో ఉన్న రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ శిథిలమైపోయి అస్తవ్యస్తముగా ఉన్నది. కావున, డ్రైనేజీ వ్యవస్థను పునర్నిర్మించి రోడ్లు ప్యాచ్ వరకు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

129/760- కార్మిక నగర్ లో గల 8 క్రాస్ రోడ్స్ లో డ్రైనేజీ వ్యవస్థ శిథిలమైపోయినది. కావున, డ్రైనేజీ వ్యవస్థ పునర్నిర్మించి రోడ్డు మార్గాలకు రైలింగ్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

130/761- బెత్లెహేం నగర్ క్వారీ ప్రాంతములో నిరుపయోగాములో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ తొలగించి వాటి స్థానంలో స్థానికుల సౌకర్యార్థము కమ్యూనిటీ హాల్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

131/762- శ్రీలంక కొండ మీదకు దేరంగుల వీధి నుండి మెట్ల మార్గం నిర్మించవలసినదిగా మరియు కొండ మీద క్రాస్ రోడ్లను డ్రైనేజీ, సైడ్ డ్రైన్ సౌకర్యముతో నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

132/763- జమిందారు వీధిలోని మ్యాన్ హోల్స్ మీద మూతలు క్రిందకు దిగబడి శిధిలమైపోయాయి. వాటి స్థానములో కొత్త మ్యాన్ హోల్స్ మూతలు అమర్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

133/764- అను టెక్నో స్కూల్ రోడ్డు లోని చివరి క్రాస్ రోడ్డులో గల రోడ్డును ఎత్తు పెంచి సైడ్ డ్రైన్ సౌకర్యముతో పునర్నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

134/765- బెత్లేహెం నగర్ లో గల అన్ని క్రాస్ రోడ్లను సైడ్ డ్రైన్ లను మరమ్మత్తులు చేసి రైలింగ్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి మైలవరపు రత్నకుమారి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

135/766- విజయవాడ నగర శాసన సభ్యులు, బడుగు బలహీన వర్గాల కోసం విశేష కృషి చేసిన దివంగత నాయకులు అమరజీవి శ్రీ వంగవీటి మోహన రంగా గారి పేరును విద్యాధరపురం నౌరంగం డౌన్ లోని సెంటర్ ప్రస్తుతము సితార సెంటర్ గా పిలువబడుచున్నది. స్థానిక ప్రజల నుండి అనేక విజ్ఞప్తులు వస్తున్నాయి. అత్యధిక ప్రజల అభిప్రాయము మేరకు ఈ జంక్షన్ పేరును "వంగవీటి మోహన రంగా జంక్షన్" గా పేరు మార్చుటకు ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్, 41వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

136/767- స్థానిక భవానీపురం నందు గల మసీదు వీధి నుండి క్రాంటే రోడ్డు వరకు మురికి నీరు పోవుటకు కల్వర్టు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

మసీదు వీధి, ప్రెసిడెంట్ వీధి, రంగూన్ సాహెబ్ వీధి మొదలుగునవి పల్లపు ప్రాంతములు అగుట వలన మురికినీరు సదరు ప్రాంతములో నిల్వ ఉండి పోవుట చేత దోమలు పెరిగి రోగాలు వస్తున్నవి.

అంతేకాకుండా వర్షా కాలంలో అధిక మొత్తంలో మురికినీరు నిల్వ ఉంటుంది. కావున వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

137/768- అభయహస్తం అమలు చేయాలని వాటి నిధులను రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చెల్లించాలని ప్రతిపాదించడమైనది.

138/769- నగరంలో స్టేడియం లలో, క్రీడా మైదానాలలో క్రీడాకారులకు ఫీజుల విధానం రద్దు చేయాలి అని క్రీడల శిక్షణలో, ఆరోగ్య సంరక్షణకు ఉచితముగా ప్రాక్టీసుకు అవకాశం కల్పించాలి అని ప్రతిపాదించడమైనది.

139/770- నగరంలో ప్రమాదకరంగా ఉన్న కల్వర్టులు, మ్యాన్ హోల్స్, రోడ్లు బాగు చేయాలి అని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బంకా శకుంతలా దేవి, 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

140/771- 25వ డివిజన్ లోని చాపరాల వారి వీధి అనగా లాల్ బహదూర్ శాస్త్రి అడ్డ రోడ్డు నుండి ఏలూరు రోడ్డు వరకు కొత్తగా రోడ్డు నిర్మించవలయును.

వర్షాలు పడేటప్పుడు నీరు నిల్వ ఉండటం మరియు పాత రోడ్డు లోతట్టుగా ఉండటం వలన నీటి పారుదల సరిగ్గా లేదు. కావున, వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

141/772- 25వ డివిజన్ లో ఓల్డ్ ఎంప్లాయిమెంట్ ఆఫీసు రోడ్డు నుండి కొత్త వంతెన వరకు ఉన్న సైడ్ కాలువలు కుంగిపోయినవి. దీనివలన మురికినీటి ప్రవాహమునకు ఆటంకముగా ఉన్నది.

కావున, వెంటనే అధికారులు సదరు ప్రాంతమును పరిశీలించి సైడ్ డ్రైన్స్ ను నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

142/773- అరండల్ పేట అంబేద్కర్ విగ్రహము వద్ద గల ఖాళీగా ఉన్నటువంటి ఇరిగేషన్ స్థలములో చెత్తా చెదారముతో దుర్గంధముగా ఉన్నది.

సదరు స్థలములో ఇనప ముక్కల వ్యాపారం, చెత్త కాగితముల వ్యాపారం, నర్సరీ వ్యాపారం కూడా చేయుచున్నారు. రాత్రి సమయములో అసాంఘిక కార్యకలాపాలు జరుగుచున్నవి, దీనిపై న్యూస్ పేపర్ లో అనేక మార్లు ప్రజల నుండి కంప్లైంట్స్ ఇచ్చియున్నారు. కావున, సదరు స్థలమును స్వాధీనము చేసుకొనవలసినదిగా కార్పోరేషన్ వారిని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**ది.18-12-2018 శనివారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

143/774- శ్రీ పై. నాగ రామారావు, స్కూల్ అసిస్టెంట్ (బయోలాజికల్ సైన్స్), ADMC హై స్కూల్, కొత్తపేట, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ తమ అర్జీ 02.12.2021 నందు తాను ADMC High School నందు స్కూల్ అసిస్టెంట్ (బయోలాజికల్ సైన్స్) గా పని చేయుచున్నాననియు తన తల్లి గారు తన స్వస్థలమైన చందర్లపాడు, కృష్ణా జిల్లా నందు ఒంటరిగా ఉన్నందున మరియు అనారోగ్యంతో తో బాధ పడుచున్న కారణంగా ఈ మధ్య కాలంలో తరచూ రోజునకు 75 కిలోమీటర్లు ప్రయాణించవలసి వస్తున్నదని తెలియచేసినారు. చందర్లపాడు నందు SVKM జిల్లా పరిషద్ హైస్కూల్, చందర్లపాడు, కృష్ణా జిల్లా నందు పనిచేయుచున్న శ్రీమతి షేక్ నసీమ బేగం ను అభ్యర్థించగా పరస్పర బదిలీపై ఆమె అంగీకరించిన విషయమును తెలియచేసి తనను mutual groundsపై చందర్లపాడునకు బదిలీ కొరకు No Objection Certificate జారీ కొరకు అభ్యర్ధించి యున్నారు మరియు శ్రీమతి షేక్ నసీమ సుల్తానా బేగం, తన భర్త శ్రీ అబ్దుల్ సర్దార్, శ్రీ చైతన్య

కళాశాల, విజయవాడ నందు ఫాకల్టీ గా పనిచేయుచున్నారనియు కావున విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ కు శ్రీ పై. నాగరామారావు, స్కూల్ అసిస్టెంట్ (బయోలాజికల్ సైన్స్), ADMC హై స్కూల్, కొత్తపేట, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ వారి స్థానములో పనిచేయుటకు No Objection Certificate కొరకు అభ్యర్ధించి యున్నారు.

కావున పైన తెలిపిన విధంగా శ్రీ పై. నాగ రామారావు, SA (BS) ADMC High School, Vijayawada గారిని మరియు శ్రీమతి Shaik Naseema Sultana Begum, SA (BS), SVKM Zilla Parishad High School, Chandarlapadu గారిని పరస్పర బదిలీ కొరకు No Objection Certificates జారీ నిమిత్తం మరియు ప్రభుత్వమునకు ప్రతిపాదనలు పంపుటకు గాను మునిసిపల్ కౌన్సిల్ అనుమతి కొరకు సమర్పించడమైనది.

(Rc.K2-120715/2021)

144/775- శ్రీమతి ఓ.కృష్ణవేణి, సెకండరీ గ్రేడ్ అసిస్టెంట్ (తెలుగు), DSM ఎలిమెంటరీ స్కూల్, విజయవాడ తమ అర్జీ 10.12.2021 నందు తాను విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ కు చెందిన DSM ఎలిమెంటరీ స్కూల్ నందు SGTగా పని చేయుచున్నాననియు తన భర్త తిరుపతిలో పని చేయుచున్నారనియు మరియు తన భర్త కోవిడ్ వ్యాధితో కోలుకున్న తర్వాత ఊపిరితిత్తుల వ్యాధితో అనారోగ్యంగా ఉన్నారనియు కావున ప్రస్తుతం ఆమె అక్కడ తిరుపతిలో ఉండుట అత్యవసర కారణంగా పేర్కొని మానవతా దృక్పధంతో ఆమెను ఒక సంవత్సర కాలము కొరకు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ నందు పనిచేయుటకు గాను ఆదేశములు ఇవ్వవలసినదిగా కోరియున్నారు. మరియు తిరుపతి మునిసిపల్ కార్పోరేషన్ మునిసిపల్ స్టాండింగ్ కమిటీ తమ తీర్మానం నెం.62, dt.08-11-2021 ను జతపరచి యున్నారు.

కావున తిరుపతి మునిసిపల్ స్టాండింగ్ కమిటీ తీర్మానం నెం.62, Dt.08.11.2021 ను అనుసరించి శ్రీమతి ఓ.కృష్ణవేణి, సెకండరీ గ్రేడ్ టీచర్, DSM ఎలిమెంటరీ స్కూల్, విజయవాడ వారి అభ్యర్ధన మేరకు ఆమెను ఒక సంవత్సరము పాటు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కు డెప్యూటేషన్ పద్ధతిపై పంపుటకు No Objection సర్టిఫికెట్ జారీ కొరకు మరియు ప్రభుత్వమునకు ప్రతిపాదనలు పంపు నిమిత్తం మునిసిపల్ కౌన్సిల్ అనుమతి కొరకు సమర్పించడమైనది.

(Rc.K2-120715/2021)

145/776- శ్రీమతి తలతోటి చలితాభాను, సెకండరీ గ్రేడ్ టీచర్, మండల పరిషత్ అప్పర్ ప్రైమరీస్కూల్, లింగగూడెం, పెనుగంచిప్రోలు మండలం, కృష్ణాజిల్లా, తమ అర్జీ నందు తాను జల్లా పరిషత్ నందు కృష్ణా జిల్లా నందు 1998 నుండి సెకండరీ గ్రేడ్ టీచర్ గా పని చేయుచున్ననియు మరియు Dt.16.01.2021 నుండి సెకండరీ గ్రేడ్ టీచర్ గా లింగగూడెం గ్రామము నందు పని చేయుచున్నాననియు కుటుంబ సభ్యుల పర్యవేక్షణ మరియు తన అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా తరచూ తన యొక్క వైద్య తనిఖీల నిమిత్తం విజయవాడ పట్టణము నందు ఉండుట అవసరమై ఉన్నదనియు తెలియజేసియున్నారు మరియు ఏదయినా మునిసిపల్ కార్పోరేషన్ యజమాన్యములో ఉన్న పాఠశాల నందు సెకండరీ గ్రేడ్ టీచర్ గా పనిచేయుటకు గాను మునిసిపల్ కార్పొరేషన్, విజయవాడ వారి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రము కొరకు అభ్యర్ధించి యున్నారు.

గౌరవ చైర్‌పర్సన్, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ లేఖ తేది: 01.11.2021 నందు శ్రీమతి తలతోటి చలితాభాను, సెకండరీ గ్రేడ్ టీచర్, మండల పరిషత్ అప్పర్ ప్రైమరీస్కూల్,

లింగగూడెం, పెనుగంచిప్రోలు మండలము గారిని విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ ఏదైనా పాఠశాల యందు SGTగా పనిచేయుటకు మెడికల్ మరియు కుటుంబ సమస్యల దృష్ట్యా No Objection Certificate ఇప్పించవలసినదిగా కోరియున్నారు. ప్రస్తుతము సుమారుగా 34 SGT టీచర్ పోస్టులు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నందు ఖాళీగా ఉన్నాయి మరియు కొన్ని పాఠశాలలో విద్యార్థులు సంఖ్య ఎక్కువగా ఉండి టీచర్ల కొరత తీవ్రంగాఉన్నందున మరియు డైరెక్టు రిక్రూట్మెంటుపై కొత్త టీచర్లు నూతన DSC ద్వారా వచ్చుటకు ఇంకను సమయం పట్టు విషయమును అనుసరించి శ్రీమతి టి. చలితాభాను, మండల పరిషత్ పార్ ప్రైమరీ లింగగూడెం, పెనుగంచిప్రోలు మండలము గారిని విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నందు SGT టీచర్ల సీనియారిటీ లిస్టు నందు చివరి ర్యాంకు నందు తీసుకొను పద్ధతిపై మరియు గౌరవ ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ సిఫార్సును అనుసరించి ప్రభుత్వమునకు ప్రతిపాదనలు పంపుటకు మరియు No Objection Certificate జారీ కొరకు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారి ఆమోదం కొరకు సమర్పించటమైనది.

(Rc.K2-120715/2021)

146/777- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 45వ డివిజన్ నందు గల సితార థియేటర్ వెనుక బాలాజీ నగర్ కు బి.టి.రోడ్డు మరియు డ్రైన్లు వేయుటకు రూ.36 లక్షలతో అంచనాలు తయారు చేయగా రూ.100 కోట్ల గ్రాంట్ ఆమోదము పొందగా e-procurement నందు టెండర్ ప్రక్రియ ద్వారా శ్రీ పై.పుల్లయ్య, రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ కు ఫైల్ నెం. ఆర్ సి.ఇ6-103844/2020 ద్వారా ది.04-05-2020న వర్క్ ఆర్డర్ ఇవ్వడము జరిగినది.

కానీ సదరు కాంట్రాక్టరు రూ 100.కోట్ల గ్రాంట్ లో ఇంతకుముందు ఆమోదము పొంది గ్రాంట్ విడుదల కానందున సదరు కాంట్రాక్టరు ఇప్పటివరకు పనిని ప్రారంబించలేదు కావున సదరు పనిని విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేసిన ఎడల పనిని పూర్తి చేయగలనని సదరు కాంట్రాక్టర్ శ్రీ పై.పుల్లయ్య గారు లెటర్ ద్వారా తెలియచేసినారు.

కావున గౌరవ మేయర్ గారి సూచనలు మేరకు "సితార థియేటర్ వెనుక బాలాజీ నగర్ కు బి.టి.రోడ్డు మరియు డ్రైన్లు వేయుటకు" గల పనిని రూ.100 కోట్ల గ్రాంట్ తేది.31-03-2022 వరకు విడుదల కాని యెడల విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల బడ్జెట్ నందు ఖర్చు చేయుటకు అనుమతి కోరుతూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ముందుంచటమైనది.

(Rc.E6-103844/2020)

147/778- విజయవాడ నగరపాలక సంస్థ నందు మేనేజర్-1, రెవిన్యూ ఆఫీసర్-1, అకౌంటెంట్-1 మరియు అడిషనల్ అకౌంటెంట్-1 పోస్టులు మంజూరు కాబడి ఉన్నవి .

2021-2022 సంవత్సరమునకుగాను ఖాళీ అయిన అడిషనల్ అకౌంటెంట్ పోస్టులను భర్తీ చేయుటకుగాను ఫీడరు క్యాటగిరీ అయిన సూపరింటెండెంట్ క్యాడరు నుండి ప్యానలును తయారు చేయవలసియున్నది.

2021-2022 ప్యానల్ సంవత్సరము నందు ఈ క్రింది తెలిపిన విధముగా మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్, అకౌంటెంట్ మరియు అడిషనల్ అకౌంటెంట్ ఖాళీలు ఏర్పడు అవకాశము కలదు.

పదవీ విరమణ కారణముగా ఏర్పడిన ఖాళీలు:

| | | |
|---|---|---|
| 1 | ఏప్రిల్ ,2021 లో అడిషనల్ అకౌంటెంట్ పదవీ విరమణ కారణముగా ఏర్పడిన | 1 |

| | | |
|---|---|---|
| | ఖాళీ | |
| 2 | ఏప్రిల్ ,2021 లో అసిస్టెంట్ కమీషనర్ పదవీ విరమణ కారణముగా ఏర్పడిన ఖాళీ | 1 |
| | మొత్తము | 2 |

భవిష్యతులో ఏర్పడబోవు ఖాళీలు:

| | | |
|---|---|---|
| 1 | డిసెంబర్, 2021 లో అసిస్టెంట్ కమీషనర్ పదవీ విరమణ సందర్భముగా ఏర్పడబోవు ఖాళీ | 1 |
| 2 | మార్చి,2022 లో అసిస్టెంట్ కమీషనర్ పదవీ విరమణ సందర్భముగా ఏర్పడబోవు ఖాళీ | 1 |
| 3 | మార్చి,2022 లో అకౌంటెంట్ పదవీ విరమణ సందర్భముగా ఏర్పడబోవు ఖాళీ | 1 |
| 4 | మార్చి ,2022 లో రెవిన్యూ ఆఫీసర్ పదవీ విరమణ కారణముగా ఏర్పడబోవు ఖాళీ | 1 |
| | మొత్తము | 4 |

**మొత్తము పోస్టులు -6**

సదరు పోస్టులను ఫీడర్ కేటగిరీ అయిన సూపరింటెండెంట్ క్యాడరు నుండి సీనియారిటీపై పదోన్నతి ఇవ్వవలసి యున్నది. సదరు పోస్టులు 28940-78910 (RPS-2015) పే స్కేల్స్ నందు కలవు.

పై ఖాళీలు భర్తీ చేసుకొనుటకు అనుమతిస్తూ, డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్, గుంటూరు వారి లేఖ Roc.No.2803/2011/K3, తేది.30-12-2013న ఇచ్చిన మార్గదర్శాకాల ప్రకారము సదరు పోస్టులను భర్తీ చేయవచ్చును. సదరు పోస్టులు సూపరింటెండెంటు పోస్టు కంటే పై క్యాడర్ అయినందున కౌన్సిల్ వారి ఆమోదము అయిన తర్వాత నియామకము చేయవలసి యున్నది.

ప్రస్తుతము ప్రభుత్వము వారు Memo No.MAU01-MUNA/517/2019, date 01-10-2021 లో సవరించిన వివరణ ప్రకారము ఆంధ్రప్రదేశ్ స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ మరియు ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీసు రూల్స్ లో సవరించిన G.O.Ms.No.135 GA (Ser.B) Dept., dt.12-05-2014 అనుసరించినవలసినదిగా కమీషనరు గారికి తెలియజేసినారు. సదరు ఉత్తర్వుల ననుసరించి ది.12-05-2014 పూర్వము ఉద్యోగములో చేరిన జూనియర్ అసిస్టెంట్స్, సీనియర్ అసిస్టెంట్స్ లకు ఇంటర్మీడియట్ విద్యార్హతగా సవరించియున్నారు.

సదరు ప్రమోషన్ పోస్టులు అయిన మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్, అక్కౌన్టాట్, అడిషనల్ అకౌంటెంట్ క్యాడరు సమాఖ్య ప్రతిదానికి 1 గా ఉన్నందున SC, ST ఆడిక్వసి ప్రశ్న ఉత్పన్నము కాదు.

కనుక, పై నిబంధన మేరకు సదరు పోస్టులకు ఫీడరు కేటగిరి అయిన సూపరింటెండెంట్లు పని చేయుచున్న వారి నుండి సీనియారిటీపై ఈ క్రింది 13 మంది అభ్యర్ధులతో గల 2021-2022 సంవత్సర ప్యానల్ ను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

| S. No | Name of the Employee | Date of Birth | Date of Appointment as Superin-tendent | Social Status | Educational Qualification | Whether Account Test passed | Whether Disciplinary Cases pending | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | B.Lakshmi | 15/06/1975 | 31-12-2010 | ST | BA | Passed | | Relinquished for further promotion |
| 2 | B.Srinivasa Rao | 15/04/1965 | 30-08-2014 | BC-D | M.A | Passed | Charges pending | As per the Court Interim Orders, it was directed to consider his name for promotion without reference to the charge memo, vide IA No.1/2021 in WPNo.12508/ 2021, dt.09.07.2021 |
| 3 | M Nirmala Jyothi | 10/06/1964 | 30-08-2019 | OC | BA Type Higher & Lower (E, T & H) | Passed | | |
| 4 | G.Helen | 15/07/1968 | 30-08-2019 | SC | B.A | Passed | | |
| 5 | G.M. Prasanthi | 06/05/1963 | 30-08-2019 | BC-C | Intermediate Type Higher & Lower (Both) | Passed | | |
| 6 | A.U.B. Sarma | 14/08/1967 | 30-08-2019 | OC | M.A | Passed | | |
| 7 | G.S.S. Susan | 07/04/1962 | 30-08-2019 | BC-C | BA | Passed | | |
| 8 | D.S.S. Srinivas | 22/08/1967 | 30-08-2019 | OC | M.A | Passed | | |
| 9 | T. Nageswara Rao | 06/04/1974 | 15-07-2020 | ST | B.Com & M. Com Type Higher & Lower (E & T) | Passed | | |
| 10 | N. Koteswara Rao | 04/07/1965 | 15-07-2020 | SC | B.A | Passed | | |
| 11 | M. John Prasad | 04/08/1967 | 26-04-2021 | SC | B.Com | Passed | | |
| 12 | V. Prabhavathi | 15/05/1965 | 27-04-2021 | OC | BA | Passed | | |
| 13 | K.Sarada Rani | 01/07/1969 | 27-04-2021 | ST | B.A | Passed | | |

కావున, భవిష్యత్తులో ఏర్పడబోయే మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్, అకౌంటెంట్ మరియు అడిషనల్ అకౌంటెంట్ పోస్టులను భర్తీ చేసుకొనుటకు గాను పై 13 మందితో కూడిన ప్యానల్ ను కౌన్సిల్ వారి ముందుంచుచూ వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(C1-134922-18 ENo-624470)

148/779- ది.**30.09.2021**న జరిగిన కౌన్సిల్ సమావేశములో ప్రవేశపెట్టబడిన అంశము నెం.**460,** తీర్మానము ననుసరించి తాజా పరిణామాలతో కౌన్సిల్ వారి దృష్టికి మరలా తీసుకోనిరావడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ యందు 17 సూపరింటెండెంటు పోస్టులు శాంక్షన్ కాబడియున్నవి. 2021-2022 సంవత్సరమునకుగాను ఖాళీ అయిన సూపరింటెండెంట్ పోస్టులను భర్తీ చేయుటకుగాను ఫీడరు క్యాటగిరీ అయిన సీనియర్ అసిస్టెంట్ క్యాడరు నుండి ప్యానలును తయారు చేయవలసియున్నది.

2021-2022 ప్యానల్ సంవత్సరము నందు ఈ క్రింది తెలిపిన ఖాళీలు ఏర్పడు అవకాశము కలదు.

<u>ప్రస్తుతము ఖాళీగా వున్న సూపరింటెండెంట్ పోస్టులు:</u>

| | | |
|---|---|---|
| 1 | పదవీ విరమణ సందర్భముగా ఖాళీ అయిన సూపరింటెండెంట్ పోస్టులు | 3 |
| 2 | మరణించిన సందర్భముగా ఖాళీ అయిన సూపరింటెండెంట్ పోస్టు | 1 |
| | ప్రస్తుతము ఖాళీగా వున్న సూపరింటెండెంట్ పోస్టులు | **4** |

<u>ప్రమోషన్ ద్వారా ఏర్పడబోవు సూపరింటెండెంట్ ఖాళీలు:</u>

| | | |
|---|---|---|
| 1 | అడిషనల్ అకౌంటెంట్ పదవీ విరమణ కారణముగా ఏర్పడిన ఖాళీ | 1 |
| 2 | అసిస్టెంట్ కమీషనర్ పదవీ విరమణ కారణముగా ఏర్పడిన ఖాళీ | 1 |
| | | 2 |

<u>భవిష్యతులో ఏర్పడబోవు ఖాళీలు:</u>

| | | |
|---|---|---|
| 3 | 2021-2022 లో అసిస్టెంట్ కమీషనర్ పదవీ విరమణ కారణముగా ఏర్పడబోవు ఖాళీలు (డిసెంబర్-21, మార్చి-22) | 2 |
| 4 | మార్చి,2022 లో అకౌంటెంట్ పదవీ విరమణ సందర్భముగా ఏర్పడబోవు ఖాళీ | 1 |
| 5 | మార్చి, 2022 లో రెవిన్యూ ఆఫీసర్ పదవీ విరమణ కారణముగా ఏర్పడబోవు ఖాళీ | 1 |
| 6 | ఏప్రిల్, 2022 లో సూపరింటెండెంట్ పదవీ విరమణ కారణముగా ఏర్పడబోవు ఖాళీ | 1 |
| | | 5 |

**మొత్తము పోస్టులు- 11**

ప్రభుత్వము వారి జి.ఓ.యం.యస్.నెం.366, యం.ఎ.అండ్ యు.డి. డిపార్టుమెంటు, తేది:17-04-1982 ప్రకారము సూపరింటెండెంట్ మరియు తత్సమాన స్కేలు గల పోస్టులలో నియమించుటకు కౌన్సిల్ వారికి అధికారము కలదు.

కావున, సీనియారిటీ ప్రకారము ఈ దిగువ తెలిపిన 42 మంది సీనియర్ అసిస్టెంట్లతో కూడిన 2021-22 సంవత్సరమునకు గల ప్యానల్ ను తయారు చేయడమైనది.

STATEMENT SHOWING THE CONFIRMED SENIORITY LIST OF SENIOR ASSISTANTS (22460-66330) WORKING IN VIJAYAWADA MUNICIPAL CORPORATION FOR THE PROMOTION OF SUPERINTENDENTS (RC.C1-38970/93 ENO.15516).

| Sl. No. | Name of the employee | Present place of working | Date of Birth | Date of Appointment of as Sr.Asst. | Social Status (Whether SC/ST/ OC/BC | Date of Retirement @60yrs. | Eductional qualification | Whether passed L.B.E. Test or not as on 1.9.2003 | Disciplinary cases pending if any with file Nos. | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | U.S.H. Venu Gopal | Deputed to GWSA Department | 05-06-1970 | 06-04-2011 | OC | 30/06/2030 | Intermediate | Passed | | |
| 2 | G.V. Sai | B26, Audit | 12-08-1969 | 14-03-2013 | OC | 31/08/2029 | Intermediate | Passed | | |
| 3 | B. Naga Mani | R.I-VIII, Circle (R) | 24-06-1962 | 30-08-2014 | OC | 30/06/2022 | BA | Passed | | **Relinquished** for further promotions. |
| 4 | B.Shobha Devi | Education | 12-08-1968 | 30-08-2014 | SC | 31/08/2028 | B.A. | Passed | Charges pending | Charges framed on delayed in disposing the files and demanding huge amounts as bribe for disposing the files. Rc.C1-110117/2020, E.No. 881062, date 17.06-2021 |
| 5 | M.Lalitha Devi | Secretary Cell | 15-08-1968 | 30-08-2014 | OC | 31/08/2028 | B.Sc | Passed | | |
| 6 | P.Sabitha | B27, Audit, 010 Cell | 15-06-1968 | 30-08-2014 | BC | 30/06/2028 | Intermediate | Passed | | |
| 7 | D.Eswar | DC (R) Chamber | 13-09-1966 | 30-08-2014 | SC | 30/09/2026 | Intermediate | Passed | | |

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 8 | Ch. Suryam | R.I-XIII, Circle-II | 20-09-1964 | 30-08-2014 | OC | 30/09/2024 | B.Com | Not passed | | Sr.Asst. Promotion was given 45 years crossed. Account test was not passed. |
| 9 | K. Madhavi | R.I-XI, Circle-III | 15-01-1963 | 30-08-2014 | OC | 31/01/2023 | BA | Passed | | |
| 10 | B.Hari Krishna | G1, TP Section | 16-01-1968 | 30-08-2014 | OC | 31/01/2028 | B.Sc | Passed | | |
| 11 | P.Anjani | Ward Secretary Special Cell | 03-06-1974 | 06-02-2016 | OC | 30/06/2034 | MA | Passed | | |
| 12 | A. Prasada Rao | RI-II Circle-II | 02-01-1962 | 18-04-2017 | OC | 31/01/2022 | Intermediate | Passed | | |
| 13 | M.Mehar Baba | R.I-V, Circle-II | 22-07-1964 | 18-04-2017 | OC | 31/07/2024 | B.Com | Passed | | |
| 14 | N. Srilakshmi | G.D.E. T.M.C.H. School | 09-09-1964 | 18-04-2017 | OC | 30/09/2024 | BA | Passed | | |
| 15 | M. Ramana | 010 Cell | 24-06-1975 | 21-04-2017 FN | ST | 30/06/2035 | BA | Passed | | Got promotion as Sr.Asst. To fulfil adequacy at Roster Point of ST Rep. |
| 16 | B.S. Bhaskar | F1, Health | 05-01-1973 | 15-07-2020 | OC | 31.01.2033 | B.Com | Passed | | |
| 17 | K.Dhana Lakshmi | Estates Section | 26-07-1965 | 04-07-2017 AN | OC | 31/07/2025 | BA, | Passed | | |
| 18 | P.Srinivasa Chakravarthy | L1, Legal Cell | 10-11-1963 | 18-04-2017 | OC | 30/11/2023 | BA | Passed | | Physically Handicapped |
| 19 | K.Jhansi Rani | C4, C-Section | 02-12-1972 | 07-09-2019 | SC | 31.12.2032 | MA | Passed | | |
| 20 | P.Madhusudana Rao | R.I-XII, Circle-III (R) | 28-10-1967 | 07-09-2019 | OC Kapu | 31.10.2027 | B.Com | Passed | | |
| 21 | D.Roselene | C7, C-Section | 10-08-1973 | 07-09-2019 | BC-C | 31.08.2033 | BSc. B.Ed., & M.A. | Passed | | |
| 22 | V. Lakshmi Narayana | Education | 14-05-1962 | 07-09-2019 | BC-D | 31.05.2022 | Intermediate | Not passed | | Sr.Asst. Promotion was given 45 years crossed. Account test was not passed. |
| 23 | M. Madhuri | R.I-IV, Circle-I | 25-01-1977 | 07-09-2019 | SC | 31.01.2037 | BA | Passed | | |
| 24 | V.S. Uma Maheswari | F2, Health | 17-08-1973 | 07-09-2019 | SC | 31.08.2033 | MA | Passed | | |
| 25 | K.Vinay Kumar | C1, C-Section | 01-06-1975 | 07-09-2019 | BC-C | 31.05.2035 | BA | Passed Account Test Paper code 146,148, 8 & 10 | | |
| 26 | V.Srinivasa Raju | R.I-VII, Circle-II | 04-06-1965 | 07-09-2019 | OC | 30.06.2025 | B.Com | Passed | | |
| 27 | B.Srinivasa Rao | C5, C-Section | 20-11-1964 | 07-09-2019 | SC | 30.11.2024 | B.Com | Passed Account Test Paper- I only | | Sr.Asst. Promotion was given 45 years crossed. Account test Paper-II was not passed. |
